


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | నవంబర్ 6, 2023 | www.navatelangana.com

# ఎన్నికల బరిలో 'పోరుబిడ్డ'



- సీపీఐ(ఎం) జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి
- జనగామ గడ్డపై ప్రజలకు అండగా అనేక పోరాటాలు
- నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల పంపిణీకి ఉద్యమాలు
- ప్రజా గొంతుకకు ప్రజల మద్దతు

**నవతెలంగాణ-జనగామ**

2023 అసెంబ్లీ నియోవర్గ ఎన్నికల్లో ఈసారి సీపీఐ(ఎం) ఒంటరిగా బరిలో దిగుతున్న విషయం విధితమే. ఈమేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించడమే కాకుండా పార్టీ మొదటి విడత అభ్యర్థుల లిస్టు విడుదల చేశారు. కాగా జనగామ జిల్లాకు చెందిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డికి చోటు దక్కింది. జనగామ జిల్లా సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన బరిలో దిగనున్నారు. కొన్నేండ్లుగా జనగామ జిల్లాలో నిరు



పేదల కోసం, జిల్లాలో అపరిష్కృతంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి మోకు కనకారెడ్డి అనేక పోరాటాలు చేసి ప్రజల మన్ననలు పొందాడు. ఆయనకు పార్టీ సముచిత స్థానం కల్పించడంతో జిల్లా పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జనగామ గడ్డ అనగానే పోరాటాల గడ్డగా చరిత్ర చెబుతున్న విషయం అందరికి తెలిసిందే. ఇదే

మిగతా 2లో...

# 'హ్యాట్రిక్' దిశగా చల్లా'..

- అపార అనుభవంతో రేవూరి'
- ప్రతిష్టాత్మకం పరకాల

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

మ్మడి వరంగల్ జిల్లాలో పరకాల నియోజకవర్గానికి విశిష్ట స్థానం వుంది. పరకాల నియోజకవర్గం 1952 నుండి 1972 వరకు జనరల్ స్థానంగా వుండగా, 1978 నుండి 2004 వరకు ఎస్సీ రిజర్వ్‌డ్‌గా వుంది. 2009 నుండి జనరల్ స్థానంగా మారింది. ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 16 సార్లు ఎన్నికలు జరగ్గా ఐదుసార్లు రెడ్లు, రెండుసార్లు బిసిలు, ఏడుసార్లు ఎస్సీలు, ఒకసారి వెలమ సామాజిక వర్గానికి చెందిన నేతలు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. పరకాల మున్సిపాల్టీతోపాటు గ్రామీణ మండలం, నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసు గొండ, సంగెం మండలాలతో ఈ నియోజక వర్గం విస్త రించి వుంది.

1952లో ఈ నియోజ కవర్గం ఏర్పడింది. 2014లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించిన చల్లా ధర్మారెడ్డి, 2018 లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పుడు మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై హ్యాట్రిక్ సృష్టించాలని తహ తహలాడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఈసారి పరకాల బరిలోకి దిగ డంతో పోటీ నువ్వా ? నేనా ? అన్నట్టుగా వుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరకాల నియోజకవర్గానికి పోరాటాల చరిత్ర ఉంది. అటు రజాకార్లను తరిమికొట్టిన నేల ఇది. ఇటు పీపుల్స్ వార్ కార్యకలాపాలకు ఒకప్పు డు పెట్టని కోటగా వున్న ప్రాంతం. తొలుత ఈ నియోజక వర్గం



కాంగ్రెస్‌కు కంచుకోటగా వుండేది. ఈ నియోజకవర్గంలో పిడిఎఫ్ ఒకసారి, కాంగ్రెస్ 6 సార్లు, భారతీయ జన్ సంఘ్, బిజెపిలు కలిసి మూడుసార్లు, టిడిపి రెండుసార్లు, సిపిఐ ఒకసారి, బీఆర్ఎస్ రెండుసార్లు ఈ నియోజకవర్గం నుండి గెలు పొందాయి. తాజాగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగనున్నాయి. మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలని బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి మళ్లీ బరిలోకి దిగారు. ప్రచారంలో ముందంజలో ఉన్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థిగా 'రేవూరి'

పరకాల కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పోటీ చేయడం విశేషం. గతంలో మూడుసార్లు నర్సంపేట నియోజకవర్గం నుండి

మిగతా 2లో...

# ప్రశ్నించే ప్రజా గొంతుక అవసరం : మోకు కనకారెడ్డి

**నవతెలంగాణ-జనగామ**



ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుక అవసరమని అది కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందని సీపీఐ(ఎం) జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం జనగామ నియో జకవర్గం పార్టీ అభ్యర్థిగా పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పేరు ప్రకటించడం పట్ల ఆ పార్టీ జిల్లా శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనగామ ఆర్టీసీ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమావేశారు. పార్టీ శ్రేణులు పెద్దఎత్తున బాణాసంచా పేల్చారు. అనంతరం అభ్యర్థి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ.. జనగామ గడ్డకు ఘనమైన పోరాట చరిత్ర ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని జనగామలో కార్మిక, రైతు, యువజన, విద్యార్థి, మహిళల సమస్యలతోపాటు నియోజకవర్గం అభివృద్ధికై అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత తమ పార్టీకి ఉందన్నారు. జనగామ ని యోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జనగామ ప్రాంతం అభివద్ధిలో ఆమడ దూరం ఉందని, దీనికి కారణం పాలకులేనని అన్నారు. జనగామ ప్రజా సమస్యలపై, జన గామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక గల ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కా రమే ఎజెండాగా పనిచేస్తూ అలుపెరుగని పో రాటం చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థినైన తనను ఆదరించి భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్, భూక్యా చందు, ఎండి ఆజారోద్దీన్, బిట్ల గణేష్, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, పట్టణ కమిటీ సభ్యులు బోట్ల శ్రావణ్, కళ్యాణం లింగం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దాడిదే సందీప్, పార్టీ నాయకులు ఆర్ మిట్యా నాయక్, సాంబరాజు దుర్గాప్రసాద్, పోత్కనూరి కనకచారి, కొండ వరలక్ష్మి, గంగరబోయిన మల్లేష్ రాజ్, బి. విష్ణు, పాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రకు షాక్..

## ఎమ్మెల్యే సోదరులు రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**నవతెలంగాణ-గణపురం**

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సోదరులు గండ్ర సత్యనారాయణ సొసైటీ ఛైర్మెన్ చెల్పూర్. డీసీసీబీ డైరెక్టర్ గండ్ర సాయిరెడ్డి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా మరికొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకు న్నట్టు తెలిసింది. అంతేకాక చెల్పూర్ గ్రామానికి చెందిన ఒక ప్రజా ప్రతినిధి గ్రామ కమిటీ అధ్యక్షుడు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిసింది.



# సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- నాగజ్యోతి గెలుపు పక్కా... మెజార్టీనే తేలాల్సి ఉంది
- అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు
- బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి,
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

**ఉచిత కరెంటు వద్దన్న ములుగు ఎమ్మెల్యేకు ఓటు వేద్దామా ?**

- ప్రతిపక్షాల హామీలకు గ్యారెంటీ ఎవరు
- ప్రజలే తెల్చుకోవాలి

వివరాలు 8లో...

- రెడ్కో ఛైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి

**కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం...**

- ఒక్క అవకాశం ఇస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి







అనుదినం... జనస్వరం
# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సోమవారం నవంబర్ 06, 2023 www.navatelangana.com

## 'హ్యాట్రిక్' దిశగా చల్లా'..

ఎమ్మెల్యేగా గెలిచిన ప్రకాశ్‌రెడ్డి గతంలో టిడిపిలో పనిచేశారు. రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపి నుండి బిజెపిలో చేరిన 'రేవూరి' తాజాగా కాంగ్రెస్‌లో చేరి అనూహ్యంగా పరకాల కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. పరకాల బరిలో బిఆర్‌ఎస్ అభ్యర్థిగా రంగంలో వున్న చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి 'రేవూరి' ఇద్దరి పూర్వరంగం టిడిపినే కావడం గమ నార్హం. అపారమైన రాజకీయ అనుభవం కలిగిన 'రేవూరి' పరకాలలో పోటీ చేస్తుండ డంతో పరకాల నియోజకవర్గంలో ఎన్నికలు అ త్యంత ఉత్కంఠ భరితంగా మారనుంది. నర్సంపేటలో 1994 ఎన్నికల్లో ఎంసిపిఐ నేత మద్ది కాయల ఓంకార్‌ను ఓడించి 'రేవూరి' సంచలనం సృష్టించిన విషయం విదితమే. 1999, 2009లోనూ 'రేవూరి' ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

**'హ్యాట్రిక్' కోసం 'చల్లా' తహతహ..**

తొలిసారి 2014లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన 'చల్లా' అనంతరం టిఆర్‌ఎస్‌లో చేరారు. 2018లో టిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కొండా సురేఖపై 46 వేల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇప్పటికే రెండుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచిన 'చల్లా' మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి విజయం సాధించాలని ఉవ్విళ్లూరుతున్నారు.

**ముగ్గురు మంత్రులు**

పరకాల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో పింగిళి ధర్మారెడ్డి, బొచ్చు సమ్మయ్య, కొండా సురేఖ మంత్రి పదవులు పొందారు. పింగిళి ధర్మారెడ్డి జలగం వెంగళరావు కేబినెట్‌లో పనిచేయగా, బొచ్చు సమ్మయ్య భవనం వెంకట్రాం, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. కొండా సురేఖ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు.

**నువ్వా..? నేనా..?**

పరకాల నియోజకవర్గంలో ఈసారి టిడిపి రాజకీయాలతో ఆరగేట్రం చేసిన చల్లా ధర్మారెడ్డి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా, రేవూరి ప్రకాశ్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. ఇద్దరి మధ్య ప్రచారం హెూరాహెూరీగా సాగుతుంది. పరకాల నియోజకవర్గంలో 'చల్లా'కు ధీటైన అభ్యర్థి లేరని మంత్రి కేటీఆర్ బహిరంగసభలోనే ప్రకటించిన నేపథ్యంలో అనూహ్యంగా కాంగ్రెస్ అభ్యర్థిగా రేవూరి ప్రకాశ్‌రెడ్డి రంగంలోకి దిగడంతో పోటీ ఉత్కంఠభరితంగా మారుతుంది. ఇద్దరి మధ్య నువ్వా ? నేనా ? అన్న విధంగా మారనుంది. ఇప్పటికే బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభం కావడంతో పోటీ రసవత్తరంగా మారుతుంది.



## ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు చింత కృష్ణ

నవతెలంగాణ -తాడ్వాయి



ఆదివాసి గిరిజనులు ఏకం చేయడంతోపాటు వారి హక్కుల పరిరక్షణ కోసం సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షుడు చింత కృష్ణను ములుగు నియోజకవర్గ తుడుం దెబ్బ అసెంబ్లీ అభ్యర్థిగా బరిలో దించారు. చింతా కృష్ణను హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం బీ ఫాం తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ములుగు అసెంబ్లీ అభ్యర్థిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచి ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల మైనార్టి సెల్ ఉపాధ్యక్షులుగా రావూఫ్

నవతెలంగాణ-మహాదేవపూర్

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల ఉపాధ్యక్షులుగా ఎండీ రావూఫ్ నియమితులయ్యారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ అజాస్ అహ్మద్ మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఎండీ రావూఫ్‌ను నియమించారు. అనంతరం అజాస్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రీధర్ బాబు గెలుపునకు కృషి చేస్తామన్నారు.

## ఎన్నికల బరిలో 'పోరుబిడ్డ'



గడ్డపై జన్మించిన మోకు కనకారెడ్డి పోరాటాల బిడ్డగా పేరు గడించి నిత్యం పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాడు. 1991లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేశాడు. నాటి నుంచి నేటి వరకు ఎస్ఎఫ్ఐ జనగామ డివిజన్ కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా, డీవైఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా, సీఐటీయూ చేర్యాల డివిజన్ అధ్యక్షుడిగా, రైతు సంఘం జనగామ డివిజన్ కార్యదర్శిగా అనే పోరాటాల్లో భాగస్వామ్యం అయ్యారు. అలాగే రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులై అనేక పోరాటాలు, ప్రజలకు సేవలు అందించారు. ఇలా అంచలంచలుగా ఎదిగిన ఆయన ప్రస్తుతం జనగామ జిల్లా కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. గత 30 సంవత్సరాలుగా పార్టీకి, ఉద్యమాలకి అంకితమై పనిచేస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నాడు. విద్యార్థి, యువజన, కార్మిక, రైతు ఉద్యమాలల్లో ఆయన ముఖ్య భూమిక పోషించారు. ఆయా తరగతుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించడం, ఇండ్లు లేని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడం కోసం, అలాగే భూ పోరాటంలోనూ తనదైన శైలిలో ప్రజలకు చేరువయ్యారు. ఆయన పోరాటాలు, చేసిన సేవలు ఆయనకు ఎన్నికల్లో కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు.

**ఉద్యమ చరిత్ర**

1992-93లో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పాల్గొని విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారు. 1997- 98లో అప్పిరెడ్డి జనగామ డివిజన్ కేంద్రంలోని ఏకైక ఏబీవీ డిగ్రీ కళాశాలను ప్రభుత్వపరం చేయాలని ఉద్యమాలు చేపట్టి సఫలమయ్యారు. 1999లో సీఐటీయూ మద్దూరు ప్రాంతంలో కార్మిక సమస్యలపై ఉద్యమాలు చేపట్టడంతో పాటు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. 2002లో రైతు సంఘంలో చేరి రైతు సంఘ బలోపేతానికి ఉద్యమాలు చేపట్టారు. దేవాదుల రిజర్వాయర్ నిర్మాణం కోసం రైతులను క్రోడీకరించి ఉద్యమాలు చేపట్టారు. అనంతరం భూ నిర్వాసితుల సమస్యలపై ఉద్యమించారు. 2022-23లో వర్షాలు పడక రైతులు అల్లాడమే కాకుండా పశువులకు దానా దొరకని దుస్థితిలో రైతులను సమీకరించి గడ్డి సేకరణ కోసం ఉద్యమించారు. అలాగే కరెంటు ఉద్యమాలు చేపట్టి రైతు సమస్యల పరిష్కారానికి కషి చేశారు. 2003-04లో రైతు ఆత్మహత్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టారు. 2006-07లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రైతు ఆత్మహత్యలపై జరిగిన ధర్నా ఆందోళనలో జనగామ ప్రాంతం నుండి 50 మంది రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలను తీసుకెళ్లారు. 2003-04లో ఏసీరెడ్డి నగర్ గుడిసెవాసుల పోరాటంలో కీలకపాత్ర పోషించారు. 2008లో దయానియాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడడంలో చేపట్టిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. 2016లో జనగామ జిల్లా ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారు. 2017న జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణం కోసం ఎస్ రెడ్డి నగర్ కాలనీ వాసులను ఖాళీ చేయించి అక్కడ నూతన భవన నిర్మాణానికి సహకరించారు. ప్రభుత్వ అధికారులు ఇచ్చిన హామీ మేరకు యేసు రెడ్డి నగర్ కాలనీవాసులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయగా ఉద్యమించి సాధించడంలో ప్రధాన పాత్ర ఉంది. అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అనంతరం పేదలకు అప్పగించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో పార్టీ ఆధ్వర్యంలో తాళాలు పగలగొట్టి లోనికి వెళ్లే చేసిన ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారు. ప్రస్తుతం 2003లో జనగామ జిల్లాలో ప్రధానంగా బచ్చన్నపేట లోని 174 సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూమిని రక్షించడంతోపాటు పేదలకు గుడిసెలు వేయాలని పోరాటంలో వ్యక్తిగా చెప్పవచ్చు. అలాగే జిల్లాలోని పాలకుర్తి మండలంలోని మంచిప్పుల గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల ఇప్పించేందుకు గత రెండు సంవత్సరాలుగా ఉద్యమం నడుస్తూనే ఉంది ఆ ఉద్యమ నిరాహారలో కీలక పాత్ర పోషించారు. అలాగే జనగామ పట్టణ సమీపంలోని నెల్లూరులో గ్రామంలో ఏడెకరాలలో పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న అనేక ఉద్యమాలకు అండగా ఉంటూ సీపీఐ(ఎం) పార్టీని మరింత అభివద్ధి చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం

### సాధారణంగా ఆహ్వానిస్తున్న దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో బిఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో కొనసాగుతోంది. ఆదివారం వల్లెంకుంట,రుద్రారం గ్రామాలకు సంబంధించిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు కాంగ్రెస్ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. చేరిన వారిలో ఐత సమ్మిరెడ్డి, బండం సత్తిరెడ్డి, బొమ్మ శ్రీనివాస్ రెడ్డి,ఐత తిరుపతి రెడ్డి, దువాసి మొండయ్య,గానవేన రాజీరు,వేముల శంకర్, గడ్డం వెంకటేష్, గడ్డం ఆదర్శ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ప్రకాస్‌రెడ్డి, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, కొండ రాజమ్మ భోగే మల్లయ్య, చిగురు సదయ్య, జంగిడి సమ్మయ్య పాల్గొన్నారు.



## సోషల్ మీడియా ఎమ్మెల్యేను నమ్మవద్దు : కుడుముల లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-మంగపేట



నియోజకవర్గ అభివద్ధిని ప్రజా సేవను పక్కన పెట్టి సోషల్ మీడియా సేవలో నిమగ్నమయ్యే ఎమ్మెల్యే సీతక్కను ప్రజలు నమ్మవ ద్దని బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ అన్నారు. ఆదివారం కుడుముల లక్ష్మీనారాయణ నివాసంలో ఏర్పా టుచేసిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మా ట్లాడారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంత ప్రజల కు ఒరగబెట్టింది ఏమిలేదని విమర్శించారు. మరోసారి నియోజ కవ ర్గ ప్రజలను మోసం చేయడానికి సిద్ధమవుతున్న సీతక్కను ప్రజలు ఓడిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేని సీతక్కకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ఎలా తెలుస్తుందని ఎద్దేవ చేశారు. ముఖ్యమంత్రి ములుగును జిల్లాగా చేశారని, జిల్లాకు మెడికల్ కాలేజీతో పాటు ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, ఫైర్ స్టేషన్, మంజూరు చేశారని అన్నారు. మంగపేట మండలనీకి బస్ స్టాండ్ కోరకు 50 లక్షల రూపాయిలు మంజూరు చేసి అభివద్ధికి గీటు రాయిగా గుర్తింపు పొందారన్నారు. ములుగు జిల్లాకు చెందిన సుమారు పదిహేడు వేల గిరిజన కుటుంబలకు పోడు భూములకు పట్టాలి ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. జిల్లా లోని 57గిరిజన గుడా లను తండాలను గ్రామపంచాయతీలుగా మార్చారని వెల్లడించారు. డబ్బుల సంచులతో బీఆర్‌ఎస్ నాయకులు వస్తున్నారని విమర్శిస్తున్నారని, చత్తీస్గడ్ రాష్ట్రంలో కోట్ల రూపాయల కాంట్రాక్టులు, ములుగు నియోజకవర్గంలో భూకబ్జా ఆరోపణలు ఉన్నాయో గమనించుకోవాలన్నారు. కాంగ్రెస్‌కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, బోర్ నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ ,మండల నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, యర్రంశెట్టి రామకష్ణ, బుట్టో, ముగల రమేష్, యూత్ నాయకులు, ముగల రాము, లంజపెల్లి సారయ్య, చిట్యాల నరేష్, సాధనపల్లి రవి,గాదెర్ల నర్సింహారావు, వల్లపోగుల వినోద్, నరేందర్, ఆదినారాయణ, శ్రవణ్ కుమార్, శ్రీనాద్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## హస్తం పార్టీలో పలువురు చేరిక

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని స్తంభంపల్లి పీపీ, పోలారం గ్రామాలకు చెందిన ఇతర పార్టీ కార్యకర్తలు సర్పంచ్ జాడి రాజయ్య, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీ దుద్దిల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిడి రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పలిమెల

మంథని నియోజక వర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గెలుపుకోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న ప్రజా ఆశీర్వాద యాత్ర సభను విజయవంతం చేయాలని పలిమేల మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు జవ్వాజి తిరుపతి పిలుపునిచ్చారు. మంథనిలో నవంబర్ 7వ తారీకున ఈ సభ జరుగుతుందని తెలిపారు. పలిమెల మండలంలోని ప్రతీ గ్రామంలో నుండి వెహికిల్ వెళతాయని మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పుట్ట మధు ప్రజా ఆశీర్వాద సభను కెసిఆర్ వస్తున్నారు కాబట్టి బిఆర్‌ఎస్ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా బీసీ అభ్యర్థులను గెలిపించాలి

నవతెలంగాణ-పలిమెల

రాష్ట్ర వ్యాప్తంగా బీసీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె యాదవ్ ప్రజలకు పిల్పుపునిచ్చారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకేన గ్రామంలో బహుజన సేన బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో పాల్గొని వారు మాట్లాడారు. బీసీ అభ్యర్థులకు బహుజన, బీసీ సంఘాల మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో బీసీ ల ప్రభుత్వం తేవాలని పిలుపునిచ్చారు. మంథని శాసన సభ నియోజక వర్గం నుండి శాసన సభ అభ్యర్థి పుట్ట మధుకర్ ను అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ అభ్యర్థులకు బహుజన సేన మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య, ప్రసాద్‌గౌడ్, కృష్ణయ్యయాదవ్, మోతె కిష్టయ్య, కమ్మల రంజిత్, బొచ్చు తిరుపతి, గువ్వల కిష్టయ్య, రాంశెట్టి కిష్టయ్య, కాల్వపెల్లి వెంకటి తడకల మహేష్, కల్వపెల్లి శ్రీను, పాగే సడువలి, రాంశెట్టి రమేష్, ఎండీ దస్తగిరి, మేకల దుర్గయ్య ,బొచ్చు లస్మయ్య, కమ్మల వెంకయ్య, మోతె ప్రశాంత్, మోతె దేవేందర్, మోతె రాజు, నీలం రాకేష్, కమ్మల కమలాకర్, ఒద్ది శేఖర్, మోతె మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

## ఆశీర్వదించండి.. అండగా ఉంటా: వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు

**300మందితో కాంగ్రెస్ లో చేరిన పత్తి కుమార్**



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే అందరికీ అండగా ఉంటానని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ లో ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి కె ఆర్ నాగరాజు ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్ అధ్యక్షుడు అడిగొప్పుల సాంబేశ్వర్ ఆధ్వర్యంలో యూత్ నాయకుడు పత్తి కుమార్ 300 మందితో నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ నుండి ర్యాలీగా బాలాజీ నగర్, సుందరయ్య నగర్, ఎస్సార్ నగర్ వరకు చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని, . పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు పథకాలను అమలు చేస్తామన్నారు.

ఈసందర్భంగా పార్టీలో చేరిన యూత్ నాయకుడు పత్తి కుమార్ కెఆర్ నాగరాజును గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తూర్పులో బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ

**కాంగ్రెస్ లో చేరిన మోతీలాల్, చందర్**

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. కాశిబుగ్గకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు భూక్య మోతిలాల్ నాయక్, ఖిలా వరంగల్ కు చెందిన ఏఎంసీ మాజీ డైరెక్టర్ చందర్‌లు 2000మందితో ఆదివారం కొండ దంపతుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మోతిలాల్ చందర్ లకు మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావులు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, కాంగ్రెస్ తూర్పు అభ్యర్థి కొండా సురేఖ మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగం పెరిగి జీవనోపాధి లేక యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారం, హంగు ఆర్భాటాలే తప్ప సామాన్య ప్రజలకు ఏమి చేయలేదని మండిపడ్డారు. వరంగల్ నగరం చిన్నపాటి వర్షానికి ముంపుకు గురవుతుందని శాశ్వత పరిష్కారం చూపలేకపోయారన్నారు. వరదల సమయంలో మాత్రమే హడావిడి చేయడం ఆతర్వాత సమస్యను పట్టించుకోలేదన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోలో పెట్టిన 6 పథకాలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జోరులో ఉందని అధికారంలోకి రావడం ఖాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల మోసపూరిత హామీలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎలాంటి సమయంలోనైనా తమ ఇంటి తలుపులు తెరిచే ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొండ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుంది: ఎమ్మెల్యే చల్లా

**బీఆర్ఎస్‌లోకి చేరికలు**

నవతెలంగాణ- గీసుగొండ

మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన రజక కులస్థులు 40 మంది మండల నాయకులు రడం భరత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే చల్లా వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ముదిరాజ్ ఏంబాడి భగవాన్ చాపర్తి సమ్మయ్య, రాజు సాంబయ్య, నాగరాజు, సాంబయ్య లింగోలా, చేరాలు, రంజిత్, సుధాకర్ (సాయిలు), సారయ్య, మొగిలి సూరయ్య, సుధాకర్, కొమ్మాలు, సుధాకర్ (కొమురయ్య), నరసింహారావులు, సూరయ్య(లింగొల్ల), లచ్చయ్య, సదానందం, నర్సయ్య (కొము రయ్య)ఎల్లయ్య, అశోక్ మహేందర్, సమ్మయ్య, కుమార్, సురేష్, సమ్మయ్య డాబా, రఘు, శివ విటల్, మొగిలి, రాజు, మహేష్, శంకర్ సూరయ్య చిన్న నరసింహారావు (కొమురయ్య) ఉన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరగొని రాజుకుమార్, జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు తోట పరుశరాములు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు చాపర్తి సుధాకర్, సమ్మయ్య, ఎంబాడి పరమేష్, కందికొండ రాజ్‌కుమార్, ప్రభాకర్, మాజీ సర్పంచ్ అశోక్, మోహన్, గజ్జి.రవి, దర్శనాల రాజు, గాద్దుల బొందాలు గాడుదుల బాలరాజు,పేర్ల శ్రవణ్‌లు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నుండి వలసల వరస.. మారుతున్న సమీకరణాలు..

### 'సిట్టింగు'ల్లో ఆందోళన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికార బి ఆర్ఎస్ నుండి వరుస వలసలు పెరుగు తున్నాయి. మొన్నటి వరకు పాలకుర్తి, వరంగల్ పశ్చిమ, పరకాల, మహబూ బాబాద్ నియో జకవర్గాల్లో వలసలు ప్రారంభం కావడం రాజకీయ సమీకరణల్లో భారీ మార్పులకు శ్రీకారం చుడుతుంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి అజీజ్‌ఖాన్‌తోపాటు మాజీ కార్పొరే టర్లు అబూ బాకర్, సుంచు అశోక్‌లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా తాజాగా మంత్రి దయాకర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గంలో సైతం వలసలు ప్రారంభమయ్యాయి. కాకిరాల హరిప్రసాద్‌తోపాటు పలువురు సర్పంచ్‌లు శనివారం రాత్రి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం చర్చనీయాంశంగా మారింది. బిఆర్ఎస్‌కు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు ఎక్కువగా పార్టీని వీడడం సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఆందోళనకు గురిచేస్తుంది. వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో త్వరలోనే కార్పొరేటర్లను సైతం పార్టీని వీడనున్నట్లు ప్రచారం జరుగుతు ండడంతో రోజుకో ట్విస్ట్‌తో రాజకీయాలు వేడెక్కు తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికార బిఆర్ఎస్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు వీడుతుండడం బిఆర్ఎస్ అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తుంది. తొలుత జిల్లాలో పాలకుర్తి, వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలలో వలసలుండవని భావించగా, తీరా ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది వలసలు కాంగ్రెస్‌లోకి పెరుగుతు ండడంతో ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ సమీకరణలు అత్యంత వేగంగా మారు తున్నాయి. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గంలోనే బిఆర్ఎస్‌ను




పలువురు నేతలు వీడడం గమనార్హం. తొర్రూరుకు చెందిన డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్‌తోపాటు రాగన్నగూడెం సర్పంచ్ రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఊకల్లు సర్పంచ్ కుంచారపు హరినాథ్, సోమారం సర్పంచ్ తమ్మడపల్లి సంపత్‌లు బిఆర్ఎస్‌ను వీడి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అంతక్రితం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు అత్యంత సన్నిహితుడు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి అజీజ్‌ఖాన్, మాజీ కార్పొరేటర్లు అబూ బాకర్, సుంచు అశోక్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రోజుకో ట్విస్ట్‌తో రాజకీయాలు వేడెక్కాయి. పరకాల నియోజక వర్గంలోనూ అనూహ్యంగా వలసలు పెరిగాయి. ఆత్మకూరు ఎంపిపి, జడ్పీటిసి, పరకాల జడ్పీటిసి, సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరడం గమనార్హం. త్వరలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోనూ వలసలు ప్రారంభమవుతాయని ప్రచారం జరుగుతుంది.

### 'పశ్చిమ', 'తూర్పు'లో మార్పులు

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి వలసలు పెరిగే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది. పలువురు కార్పొరేటర్లు పార్టీని వీడడానికి సిద్ధంగా వున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే 'పశ్చిమ'లో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభం కావడం తెలిసిందే. త్వరలోనే 'తూర్పు'లో వలసలు ప్రారంభం కానున్నాయి. 'నాయిని'తో పలువురు కార్పొరేటర్లు టచ్‌లో వున్నట్లు ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా 'తూర్పు'లో కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ ఒక పర్యాయం ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆక్రమంలో కార్పొరేటర్లతో 'కొండా' దంప తులకు సన్నిహిత సంబంధాలున్నాయి. పలువురు కార్పొరేటర్లు పార్టీ మారడానికి సిద్ధంగా వున్నట్లు తెలు స్తుంది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపనేని నరేందర్ పట్ల తీవ్ర వ్యతిరేకతతో వున్న కార్పొరేటర్లు గతంలో రెండుసార్లు సమావేశాలు నిర్వహించిన విషయం విదితమే. ఈ విషయంలో పార్టీ అధిష్టానం మందలింపుతో 'నన్నపనేని' కార్పొరేటర్లతో చర్చలు జరిపినా, పలువురు నేటికీ దూరంగానే వుండడం గమనార్హం.

### కార్పొరేటర్ల కట్టడికి తీవ్ర యత్నాలు

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఐదు నియోజక వర్గాలుండగా ప్రధానంగా వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలోనే అత్యధి కంగా కార్పొరేటర్లున్నారు. దీంతో కార్పొరేటర్లు పార్టీ వీడకుండా బిఆర్ఎస్ అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్యాకేజీలు సిద్ధం చేసి పంపిణీ చేయడం ద్వారా వలసలను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. సిట్టింగ్'లపై పలు నియోజకవర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వుంది. అనుకూలమైన వాతావరణం ఏర్పడుతు ండడంతో బిఆర్ఎస్‌ను వీడడానికి స్థానిక ప్రజాప్ర తినిధులు వెనుకాడడం లేదు. ఎమ్మెల్యేలు తమ పట్ల వ్యవహరించిన తీరు పట్ల ఇప్పటి వరకు గుంభనంగా వున్న నేతలు ఇప్పుడు బయటకు వస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు సంబంధించి నిధులు, విధులకు సంబంధించి ఎమ్మెల్యేలు ఎవరూ, ఎప్పుడు పట్టించు కోకపోవడంతో వారంతా తీవ్ర అసంతృప్తితో వున్న నేపథ్యంలోనే భారీగా ఇతర పార్టీలోకి వలస పోతు న్నారని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# కేసీఆర్ ముందు కాంగ్రెస్ గ్యారెంటీలు చెల్లవు.. నిలబడవు..



## తెలంగాణకు కేసీఆరే భవిష్యత్: ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట

కేసీఆర్ ముందు కాంగ్రెస్ గ్యారెంటీలు చెల్లవు..నిలబడవు..కాంగ్రెస్ వస్తే కుర్చీల కొట్లాటలే తప్పా ప్రజల బాధలు పట్టవని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం నర్సం పేట మండలంలోని నర్సింగాపురం, ఇటికాలపెల్లి, ఆకులతండా, ఇప్పల్ తండా, జంగాలపెల్లి తండా, గార్లగడ్డ తండా, రాజుపేట, ముత్తోజిపేట, మహేశ్వరం, లక్నెపెల్లి, రామవరం, మర్రినర్సయ్యపల్లె గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. పెద్దికి ఊరూరా బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కూడలిలో పెద్ది మాట్లాడుతూ గడిచిన ఐదేండ్లలో నియోజకవర్గాన్ని సాగు నీటి, విద్య, వైద్య రంగాల్లో ముందుకు తీసుకొళ్లానన్నారు. ఒక నాడు నీటి గోసం ఎట్లా ఉండేదో రైతులు చవిచూశారన్నారు. ఆ బాధల నుంచి గట్టెక్కించేందుకు తెలంగాణ రాష్ట్ర వచ్చాక సీఎం కేసీఆర్ వేగవంతంగా ప్రాజెక్టులు నిర్మించి కోటి ఎకరాల మాగాణి లక్ష్యాన్ని చేధించారని తెలిపారు. నియోజకవర్గానికి రంగయ్య చెరువు, పాకాలలోకి గోదావరి నీళ్లను తీసుకొచ్చి రెండు పంటలు సాగయ్యేలా తాను కృషి చేశానన్నారు. సాగు నీటి బాధలు తప్పివని రైతులు నిబ్బరంగా పంటలు పండించే స్థాయికి తీసుకరావడం వెనుక నిరంతర శ్రమ దాగిఉందని తెలిపారు. గత పాలకులు ఎస్సారెస్పీ కాల్వలు అస్థవ్యస్థంగా తవ్వి వొదిలేశారని డీబీఎం 38 కింద 11ఆర్ ఉప కాల్వను డిజైన్‌కు విరుద్ధంగా తవ్వడం వల్ల నేటికీ నీళ్లు రాకుండా పోయిందన్నారు. రూ.12 కోట్ల నిధులను మంజూరు తీసుకొచ్చామని త్వరలో కాల్వ మరమ్మత్తు పనులను చేపట్టి ఆయకట్టుకు, చెరువుల్లోకి నీటిని నింపుతామన్నారు. గురుకులాలను తీసుకొచ్చి పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన చదువులను అందుబాట్లోకి తీసుకొచ్చామన్నారు. మరో వైపు జిల్లా ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా నిర్మాణం సాగు అవుతుందని, త్వరలో మెడికల్ కాలేజ్ కూడా ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఎడ్యూకేషన్ హబ్, హెల్త్ హబ్‌గా నర్సంపేటను తీర్చిదిద్ద తున్నామన్నారు. ఇక ఉన్నత చదువుల కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదని నర్సంపేటలోనే విద్యా, వైద్యం ఉచితంగా ప్రభుత్వమే అందించనుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటి చేసే వ్యక్తి తిరిగి వస్తున్నాడని తన పదవీ కాలంలో ఈ నియోజకవర్గానికి ఎంచేశాడో ఒక్క పని అయిన ఉంటే చెప్పాలని అడుగాలన్నారు. తాను మాధన్నపేట చెరువును మినీ ట్యాంకు బండ్‌గా రూ.7 కోట్ల నిధులు మంజూరు చేయిస్తే కాంట్రాక్టు దక్కించుకొని పనులు చేయకండుడా పక్కకు పడేసి కుట్రలు పన్ని నిలిపివేశాడన్నారు. తానకు ఒక్క సారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తేనే అభివృద్ధి అంటే ఎంటో మీకు కళ్లారా చూపించానని మరో సారి గెలిపించి దీవిస్తే మీ బిడ్డగా మిగిలిపోయిన పనులన్నీంటిని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాన్నారు. ఈ తనను ఎదుర్కొనే సత్తా లేక సారి కూడా ఆఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు ఒకటైయ్యారని.. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కంటే వారికి కాంట్రాక్టుల మీద మక్కువ ఎక్కువని ఎద్దేవజేశారు. అధికారం కోసం వారు ఎంతటికైనా దిగజారుతారని విమర్శించారు.ఎన్నో యేండ్లగా గిరిజనేతరులు పోడు సాగుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఇటివల సర్వే చేయించి హద్దులు కేటాయించామని గుర్తు చేశారు. మరో సారి కేసీఆర్‌ను సీఎంగా చేస్తే హక్కు పత్రాలు కూడా వస్తాయని తెలిపారు. పట్టాలు ఇవ్వడమే కాదు కరెంట్, సాగు నీళ్ల సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. ఇటుకాలపెల్లి, రాజుపేట తదితర తండాల పరిధిలోని ప్రతి ఎకరాకు గోదావరి జలాలను తీసుకొస్తామని తెలిపారు. అభివృద్ధి పనులే కాకుండా ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించామన్నారు. కారు గుర్తుకు ఓటేసి మరో సారి గెలిపిస్తే వచ్చే నెల నుంచే సన్న బియ్యం పంపిణీ చేస్తామని, పింఛన్‌లు, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ రెట్టింపు చేస్తామన్నారు. రైతు బంధు పథకం రూ.16 వేలకు పెంచుతామన్నారు. ఆడబిడ్డకు రూ.3 వేలను ప్రతి నెల ఖాతాలలో జమ చేస్తామన్నారు. ఇవన్నీ అమలు కావాలంటే ఈ రాష్ట్రంలో కారు గుర్తుకు ఓటేయాలని, సీఎంగా కేసీఆర్‌ను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆరే ఈ రాష్ట్రానికి గ్యారెంటీ అని కాంగ్రెస్ వాళ్ల గ్యారెంటీల తాయిలాలు నిలబడవన్నారు. నిత్యం అందుబాట్లో ఉండి సేవలందించే తనను మరో సారి గెలిపిస్తే మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేసి నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది మీ ముందుకు ఉంచుతానిని హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండలా ధ్యక్షులు నామాల సత్యనారాయణ, ఎంపీపీ మోతె కలమ్మ, నాయకులు మచ్చిక నర్సయ్య, ఈర్ల నర్సింగ రావు, కడారి కుమారస్వామి, సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్య వీరన్న, భానోతు ధస్రు, కోఆర్డినేటర్ గోనె యువరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

## ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించా...భారీ మెజార్టీతో గెలిపించండి: ఎమ్మెల్యే చల్లా

**నవతెలంగాణ-ఆత్మకూర్**

పరకాల నియోజకవర్గంలో ప్రజలందరికీ పార్టీలక ీతీతంగా పుష్కలంగా సంక్షేమ పథకాలు అందించానని ప్రజలు మరొకసారి పరకాలలో టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కటాక్షపూర్, హౌస్ బుజర్గ్, నీరుకుళ్ళ, పెంచికలపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు చెప్పే ఆరు గ్యారెంటీలు ఎలా సాధ్యమవుతాయో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాబంధుల పార్టీ బిఆర్ఎస్ పార్టీ పేదల పార్టీ అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, రైతు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ళ రవీందర్, దుంపలపల్లి బుచ్చిరెడ్డి, సర్పంచులు మచ్చిక యాదగిరి, రబియాబి హుస్సేన్, అర్షం బలరాం, కోరే లలిత రమేష్, ఎంపీటీసీలు మమత రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





## బీఆర్ఎస్ లోకి చేరికలు

**నవతెలంగాణ-పరకాల**

మండలంలోని వెలంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బండారి నారాయణ తో పాటు నేతాని ప్రభాకర్ రెడ్డిలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీలో చేర్చుకొని పార్టీ కండువాలతో స్వాగతం పలికారు ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ సాధించిన ప్రగతిని ఆకాంక్షను అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీని మరొకసారి ప్రజలు గెలిపిస్తారని అందుకే చేరికలు భారీ స్థాయిలో ఉంటున్నాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బొజ్జం రమేష్ లింగమూర్తి నాయకులు ఉన్నారు.

## సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం: ఎమ్మెల్యే ఆరూరి

**నవతెలంగాణ-హనుమకొండ**
**చౌరస్తా/ఎన్‌జీవోస్‌కాలనీ**

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 55, 56 డివిజన్ల పరిధిలోని గోపాల్ పూర్, జవహర్ నగర్, పురిగుట్ట, కోమటిపల్లితో పాటు పలు కాలనీలలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ గారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 55,56 డివిజన్లలో ఇప్పటివరకు రూ.160కోట్ల పైచిలుకు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు ఎమ్మెల్యే గారికి డప్పు చెప్పుళ్లు, కోలాటాలు, బతుకమ్మలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదనీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే



వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మవద్దని తెలిపారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కెసిఆర్, కేటీఆర్ ల సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు సిరంగి సునీల్, జక్కుల రజిత, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు మణింద్రనాథ్, రవీందర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**నవతెలంగాణ- శాయంపేట**

మండలంలోని నరసింహులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు ఎండి అంజద్ పాషా, నాయకులు మీరుపెల్లి కష్ణ, పంజాల కమలాకర్, యారా రాజిరెడ్డి, మీరుపెల్లి సుధాకర్, పెంతలమొగిలి, అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు పెండెం నాగరాజు, పెండెం యువరాజు లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువార్ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు చిందం రవి, మారపల్లి బుజ్జన్న, బాసని శంకర్, వైనాల కుమారస్వామి, దుబాసి కష్ణమూర్తి, డిటి రెడ్డి, రమేష్, నాగేశ్వరరావు, నిమ్మల రమేష్, చిరంజీవి, అశోక్, శివాజీ, రమేష్ పాల్గొన్నారు.

## ప్రజలందరూ అభివృద్ధికి పట్టం కట్టాలి: ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా

**నవతెలంగాణ-వేలేరు**

జరిగిన అభివృద్ధి, చేసిన నాయకున్ని చూసి పట్టం కట్టాలని ఎమ్మెల్సీ, జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వేలేరు మండలంలోని షోడాశపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ, జనగామ బీఆర్ ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసంలో ఆదివారం నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిలు హాజరయ్యారు. ఈసందర్భంగా పల్లా మాట్లాడుతూ ..ఇక్కడ పల్లా రాజేశ్వర్ రెడ్డి వర్గం, రాజన్న వర్గం, కడియం వర్గం అన్న తేడా లేకుండా కెసిఆర్ వర్గీయులమై ముచ్చటగా మూడోసారి టిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో



గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రత్యర్థి పార్టీలకు మన ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని తెలియజేశారు. నాయకులు కార్యకర్తలు అంతా పార్టీ అభివృద్ధి కోసం సైనికుల ఐకమత్యంతో కలిసి పనిచేయాలని సూచించారు. నమ్ముకున్న వారికి ద్రోహం చేయకుండా పార్టీ కోసం పనిచేసి భారీ మెజారిటీ తీసుకువచ్చిన వారిలో కీలక పాత్ర పోషించిన వారికి అతి త్వరలో పార్టీలో కీలక బాధ్యతలు



చెబుతుందని, వారికే పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని కడియం శ్రీహరి వెల్లడించారు. గతంలో నా గెలుపునకు కషి చేసిన కడియం శ్రీహరికి ఈసారి తాను తన అనుచరులు సహక రిస్తామని భారీ మెజారిటీతో గెలిపి స్తామని డాక్టర్ రాజయ్య అన్నారు. ఈకార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించాలి: ఎమ్మెల్యే గండ్ర

**నవతెలంగాణ-శాయంపేట**

భూపాలపల్లి నియోజకవర్గంలో చేసిన అభివద్ధిని ప్రజలు ఆదరించి, నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని గంగిరేణిగూడెం, సాదోనిపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి, అప్పయ్యపల్లి, నేరేడుపల్లి, ప్రగతి సింగారం, పత్తిపాక, శాయంపేట, ఆరేపల్లి, కొత్తగట్టు సింగారం గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆదివారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. 60 ఏళ్ల కాంగ్రెస్ స్థానంలో జరిగిన అభివద్ధి శూన్యమన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చే ప్రతిపక్ష నాయకులను చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలే ప్రశ్నించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేశారని గుర్తు చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బిఆర్ఎస్



కార్యకర్తలు అందరూ నవంబర్ 30న జరిగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.









c
m
y
k

## ఎన్నికల హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలి : నల్లు సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-చిన్నగూడూరు



హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ నియామక పరీక్షలను నిర్వహించడంలో అవినీతి, అవకతవకలతో యువత జీవితాలతో చెలగాట మాడారని ఆరోపించారు. హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్యపెడుతూ మద్యాన్ని మంచినీళ్ళలా ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. ప్రజాస్వామిక హక్కులను నిరంకుశంగా అణచివేస్తూ అహంకారపూరితమైన దొరల పాలనకు ఆద్యం పోసిన కెసిఆర్ కుటుంబానికి ఎన్నికలలో తగ్గిన శాస్తి చేయడానికి కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గంజి శేషాద్రి రెడ్డి, కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి దొంతు స్టాలిన్, రామడుగు బ్రహ్మం, పోలెపాక వెంకన్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డికి బీఫామ్ అందజేత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్/తొర్రూరు/పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కోడలు యశస్విని రెడ్డికి ఆదివారం ఏఐసిసి ఇంచార్జ్ రోహిత్ చౌదరి, అబ్జర్వర్ దీపమనిషి చేతుల మీదుగా బి ఫామ్ అందుకోవడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ఆనందోత్సవాలు వెల్లువిరిసాయి. టికెట్ రాదు అనే పుకార్లు రావడంతో నాయకులు భయాందోళనలు నెలకొన్నాయి. కానీ ఆదివారం రోజు పార్టీ నుండి బీఫామ్ అందుకోవడంతో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## కోరం సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-బయ్యారం



మండల బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ గుగులోత్ లాల్ సింగ్, పొడుగు ముత్తయ్య, పొడుగు పద్మారావు, పొడుగు రమేష్, పొడుగు రాములు, కోరం బిక్షం, సేవ్య, జీవ, లచ్చిరాం, శివ, మంగీలాల్ తదితరులు కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన గ్యారెంటీ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ఆదివారం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాసమల్ల నాగేశ్వరరావు, ఎంపీటీసీ సనప సోమేష్, సర్పంచ్ గలిగే వెంకన్న, ఉప సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ శ్రీను, పూసం రమేష్ పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-గార్ల



మండలంలోని మద్దివంచ, కొత్తతండ గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన 15 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరినట్లు అపార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీలోకి చేరిన వారిని కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండా వెంకటరెడ్డి, బి.సు దర్, బాదావత్ రవి,ఎ.వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బీఆర్ఎస్‌లో చేరికల జోరు తగ్గడం లేదు రోజుకొకరు చొప్పున తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. ఆదివారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో యూత్ నాయకులు మణిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నరెడ్ల శ్రీపాల్ రెడ్డి, ఎంపీటీసీ పల్లే దేవమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు గోసంగి భాస్కర్ పల్లె సర్వయ్య, మొగిలి మల్లేష్ పల్లె యాకన్న, ఎస్కే మైబెల్లి, ఎర్రం రాజు,యూత్ అధ్యక్షులు పుట్ట మురళి, యూత్ కన్వీనర్ బొమ్మెర వినోద్, యూత్ కో-కన్వీనర్లు పేరబోయిన ప్రభాకర్, పల్లె నరేష్, శిరిపాటి ముఖేష్, కళ్యాణి, నాగేష్, రామసాని, శ్రీధర్ ,పోతార్ల మురళి, బొల్లికొండ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పల్లె నరేందర్ పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే బలవంతపు చేరికలు

నవతెలంగాణ-కొత్తగూడ



సీతక్క ఓడిపోతుందన్న భయంతోనే ఎంచగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బలవంతంగా కాంగ్రెస్ కండువాలను కప్పుతున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు జిట్టబోయిన యాకయ్య అరపించారు. ఆదివారం ఎంచగుడం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంచగూడెం మాజీ ఉపసర్పంచ్ వాసం రమేష్ దంపతులు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముడికే యాకయ్య, నాలాబాల అశోక్, సంగి కుమార్, జిట్టబోయిన మహేష్, సంగి వెంకన్న, తరాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

● ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండలంలో ఆదివారం మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ విస్తృత పర్యటన చేసి పలు గ్రామాలలో ప్రచారం చేశారు. మొదట లక్ష్మంపురం తండా, అప్పరజుపల్లీ, జంగు తండా, జగన్ నాయకులగూడెం, మధునాపురం, గాజులగట్టు గ్రామాలలో విస్తృత పర్యటన చేసి ఓట్లను అభ్యర్థించారు. ఉదయం నుండి రాత్రి వరకు ఆయా గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం తండాలో గతంలో తెలంగాణ ఉద్యమ నేత, రైతు రాజ్యం పార్టీ వ్యవస్థాపకులు బానోత్ మంగీలాల్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతు నా గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యుడిగా భావించి, భవిష్యత్తులో సముచిత స్థానం గౌరవం కల్పిస్తానని తెలిపారు. గూడూరు మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కొత్త బిచ్చగాడు పొద్దెరెడగననట్టు కొత్త కొత్త నాయకులు మీ ముందుకు వస్తారని, వారి మాటలు నమ్మి మొసపోవద్దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిరవెళ్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ ఎండి ఖాసీం, మండలాధ్యక్ష, కార్యదర్శులు, వెంకట్ కృష్ణ రెడ్డి, నుకల సురేందర్, సర్పంచుల పురం మండలాధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు, వైస్ ఎంపీపీ అరే వీరన్న, సంపత్ రావు, బొడా కిషన్, టౌన్ ప్రెసిడెంట్ వెంకన్న, మహిళ నాయకురాలు సమ్మక్క, రహీం, కటర్ సింగ్, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలి

● కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-ఇనుగుర్తి



రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు జరమగీతం పాడాలని మహబూబాబాద్ డిసిసి జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ పిలుపు నిచ్చారు. ఆదివారం ఇనుగుర్తి మండలంలోని చిన్న నాగారం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో తాను అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అధిక శాతం ఆపార్టీ కార్యకర్తలకే ఇవ్వడంతో, మిగిలిన ప్రజలకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి వంటి అనేక పథకాలను అవినీతి మయం చేశారని, కేవలం పార్టీ కార్యకర్తలకు వర్తింపజేశారన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే వారికి ఓట్లతో బుద్ధి చెబుతారని,ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదన్నారు. అధికారంలోకి రావడంతో పాటు మానుకోట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. ముందుగా ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురెళ్ళి సతీష్, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ బైరు అశోక్ గౌడ్, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. చిన్న నాగారం గ్రామంలో 50కుటుంబాలు,100మంది కార్యకర్తలు, మీట్యా తండాలో 20 కుటుంబాలు, లాలూ తండాలో 15 కుటుంబాలు, ఇనుగుర్తిలో మాల సంక్షేమ సంఘం నుండి 50 మంది, యువకులు 30 మంది, అయ్యగారిపల్లి గ్రామంలో 15 కుటుంబాలు పార్టీలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యకమంలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్, కిసాన్ సేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటం మహేందర్ రెడ్డి,అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్, జిల్లా నాయకుడు గుజ్జునూరి బాబురావు, గంజి రాజేందర్ రెడ్డి, మామిడి జనార్ధన్, తుమ్మనపల్లి సతీష్, బానోతు లోకేష్ నాయక్, జాటోత్ కిషన్, మండల మహిళ అధ్యక్షురాలు ఒర్రె కవిత, యూత్ అధ్యక్షుడు జగన్, పట్టణ యూత్ అధ్యక్షుడు గండు అజయ్, తెలంగాణ ఉద్యమకారుడు చిన్నాలకట్టయ్య, గంజి శ్రీనివాస్ రెడ్డి, వల్లముల మురళి, సీనియర్ నాయకులు, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేను గెలిస్తే... ప్రజలు గెలిచినట్లే : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొత్తగూడ



నేను ప్రజలను నమ్ముకున్నానని నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లేనని ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం మండలంలో గుండంపల్లి, ఆదిలక్ష్మిపురం గ్రామాలలో పర్యటించారు. ఆదిలక్ష్మి పురం వేలుబెల్లి గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు చాట్ల ప్రవీణ్, చాట్ల బుచ్చయ్య, చాట్ల నాగేందర్, మోకాళ్ళ జంపాలకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉళ్లేంగుల రమేష్, నాయకులు రామారావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి ఎర్రబెల్లి నామినేషన్

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం రోజున పాలకుర్తి కేంద్రంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





## శంకర్ నాయక్ హ్యాట్రిక్ విజయం ఖాయం

● డాక్టర్ సీతామాలక్ష్మి

నవతెలంగాణ-ఇనుగుర్తి

అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి భానోతు శంకర్ నాయక్‌ను గెలిపిస్తే మీ కష్టసుఖాల్లో తోడుంటాడని ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామాలక్ష్మి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇనుగుర్తి మండలంలోని గ్రామ ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. అభివృద్ధికి మీ ఓటు వేసి శంకర్ నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అందరినీ ఒప్పించి ఇనుగుర్తి మండలం చేశామని అందరూ కారు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి మాజీ, ఎమ్మెల్సీ గండుసావిత్రమ్మ, సర్పంచులు దారుల రామ్మూర్తి, మామిడి శోభన్, మాజీ ఎంపిటిసి దీకొండ యాకలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, ఉపసర్పంచ్ గుండ్లపల్లి దేవేందర్, గాడుదుల రాజన్న, బోళ్ల కొమరయ్య, గుండెబోయిన కుమారస్వామి, బూర రజిని, జక్కుల విజేందర్, సోషల్ మీడియా ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిలు, మహిళలు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోరుతూ పాదయాత్ర

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాలకుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోరుతూ గుర్తురు దయన్న యువసేన ఆధ్వర్యంలో గ్రామ భద్రకాళి గుడి నుండి శివాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటమి ఎరుగని నేత దయాకర్ రావు నిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకున్ని గెలిపించుకోవాలని వారు ప్రజలకు తెలిపారు. ఈ పాదయాత్రలో కమిటీ అధ్యక్షులు బి.నవీన్ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, రంజిత్, మధు, నితిన్, రమేష్,సాగర్, అనిల్, కార్తీక్, నిఖిల్, సతీష్, కుమార్, మహేష్, సిద్ధు, ఈశ్వర్, సందీప్, రాకేష్, విక్రమ్, వెంకటేష్, శ్రీను, సందీప్, శ్రీరామ్, నాగరాజు రవి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్‌లు వేయడం నిషేధం

నవతెలంగాణ-కొత్తగూడ

గుంజేడు ముసలమ్మ దేవస్థానం ఆవరణంలో ఎన్నికల నియమావళి ప్రకారం రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు కట్టడం, పోస్టర్లు అతికించడం నిషేధించబడినట్లు దేవాలయ నిర్వహణ అధికారి బిక్షమాచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో సభలు, సమావేశాలు నిషేధించినట్లు పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని చెప్పారు. ఈనెల 7వ తేదీన ముసలమ్మ దేవాలయ హుండీ లెక్కింపు చేయనునట్లు పేర్కొన్నారు.

## నవతెలంగాణ పబ్లిషింగ్ హౌజ్ పుస్తక ప్రదర్శన



**నవతెలంగాణ-జనగామ**

బాలల దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' పబ్లిషింగ్ హౌజ్ అధ్వర్యంలో జనగామ నెహ్రూ సెంటర్‌లో పుస్తక ప్రదర్శనను సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో జ్ఞానానికి, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, జనగాం జిల్లా ప్రజలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, కవులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బుక్ హౌజ్ మేనేజర్ బండారి బాబు మాట్లాడుతూ సాహిత్యం, కథలు, నవలలు, గ్రామర్ బుక్స్ తెలుగు ఇంగ్లీష్‌తో పాటు అన్ని రకాల బుక్స్ అందుబాటులో ఉన్నాయని, అన్ని పుస్తకాలపై పది శాతం తగ్గింపు ఇవ్వడం జరుగుతుందని, ఈ పుస్తక ప్రదర్శన వారం రోజుల పాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అహల్య, ప్రకాష్, గోపి, కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పోరాటల పార్టీ సీపీఎం

- **సీపీఎం అభ్యర్థి మోకు కనకా రెడ్డి**

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం పార్టీ జనగామ నియోజకవర్గం అభ్యర్థి మోకు కనకా రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం రోజున సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం జనగామ నియోజకవర్గం సీపీఎం పార్టీ అభ్యర్థిగా జనగామ జిల్లా కార్యదర్శి అయిన మోకు కనకా రెడ్డిని ప్రకటించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం కార్యాలయం ఎదుట జనగామ నియోజకవర్గ అభ్యర్థి మోకు కనకా రెడ్డిని పార్టీ శ్రేణులు శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ మోకు కనకారెడ్డి జనగామ జిల్లాలో గత 30 సంవత్సరాలుగా విద్యార్థి ఉద్యమం నుండి వచ్చి సీపీఎం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాటాలలో ఉద్యమాలలో ఉంటూ అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ రైతాంగ, కూలీ, కార్మికుల సమస్యల పై మహిళల సమస్యల మీద 30 సంవత్సరాలుగా నిరంతరం పోరాటాలు, ఉద్యమాలలో ఉన్నటువంటి జనగామ నియోజకవర్గం అభ్యర్థి అయిన మోకు కనకా రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, సీపీఎం మండల కమిటీ నాయకులు రావుల రవీందర్ రెడ్డి, మినీలాపురం ఎల్లయ్య, రామగళ్ళ అశోక్, ఎడబోయిన రవీందర్ రెడ్డి, కాగిత శ్రీనివాస్ రెడ్డి, బండ కింది బాల నారాయణ, బైరగోని బలరాములు, అన్నే బోయిన శ్రీనివాసు, తాడెం రాములు, అన్నేబోయిన రాజు, జేరిపోతుల రవీందర్, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర గెలుపు కోసం ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-లింగాలఘనపురం**



కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ఆదివారం మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ రమేష్ విజయవాడ శ్రీ కనకదుర్గ మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఉద్యమకారుడు నాగరాజు

**నవతెలంగాణ-జఫర్‌గడ్**



స్టేషన్‌ఘన్పూర్ నియోజక వర్గానికి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు తీగల నాగరాజు ఆదివారం హైదరాబాదులోని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన వారిని ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు.అనంతరం నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చలేని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని, మతోన్మాద రాజకీయాలను చేస్తున్నటువంటి బిజెపిని, బిఆర్ఎస్‌ను ప్రజలు ఓడించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు.

### గడప గడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం...

స్టేషన్‌ఘన్పూర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరను భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేషనఘన్పూర్ కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మండల ఎన్నికల ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి గడపగడపకు ప్రచారం చేశారు. మండల కేంద్రంలోని వడ్డేగూడెం అనుబంధ గ్రామంలో ఆదివారం ప్రజలకు కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, నాయకులు మామిడాల సోమనారాయణ, నియోజకవర్గ యూత్ నాయకులు తాటికాయల రాజేందర్, నాయకులు మంచాల అనిల్, దేవరాయ వెంకన్న, శీను, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం

- **ఈ నెల 9న యశస్విని నామినేషన్**
- **పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీరెడ్డి**

**నవతెలంగాణ-పాలకుర్తి**



కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బావిలాల, సిరిసన్న గూడెం, ముత్తారం గుట్ట కింది తండా, తొర్రూరు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు ఆ పార్టీలకు రాజీనామా చేసి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలను ఝాన్సీ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమి భయంతో యశస్వినిరెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఎన్ని ఆరోపణలు కుట్రలు చేసిన కాంగ్రెస్ గెలుపును ఆపలేరని స్పష్టం చేశారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ నెల తొమ్మిదిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి నామినేషన్ వేస్తున్నారని తెలిపారు. ఎర్రబెల్లి చేస్తున్న దుష్ప్రచారాలకు కుట్రలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని ధైర్యంగా ఎదురించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్‌తోనే ప్రజలకు మంచి రోజులు వస్తాయని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుచున్నారని, మార్పును కాంగ్రెస్ స్వాగతిస్తుందని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 26 ఏట రాజకీయాల్లోకి వచ్చి 1993లో ఓటమి చవిచూశాడని, 26 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి చేతిలో ఓటమి తప్పదని, 2023లో ఇంటి బాట పడతాడని జోష్యం చెప్పారు.1993 ఓటమి 2023లో పునరావృతం అవుతుందన్నారు. వేలకోట్ల అభివృద్ధితో వందల కోట్ల అవినీతికి పాల్పడ్డాడని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్ని జిమ్మిక్కులు వేసిన రాబోవు ఎన్నికల్లో ప్రజల చేతిలో ఓటమి తప్పదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకిరాల హరిప్రసాద్, రాపాక సత్యనారాయణ, కుమార స్వామి గౌడ్, చిలువేరు కృష్ణమూర్తి, గంగు కృష్ణమూర్తి, బొమ్మగాని భాస్కర్, వెంగళరావుతో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో సారి గెలిపిస్తే రూ.6వేల పెన్షన్

- **రూ. కోటితో దివ్యాంగుల భవనం నిరిస్తా**
- **బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి**

**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**



మూడో సారి గులాబీ జెండాను గెలిపించి దివ్యాంగుడు రూ. 6వేల పెన్షన్ లబ్ది పొందాలని బీఆర్ఎస్ నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. నియోజక వర్గ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం ఆ సంఘం నాయకులు వడగం ఆంజనేయులు అధ్యక్షతన ఆదివారం జరిగింది. బీఆర్ఎస్ నియోజక వర్గ అభ్యర్థి కడియం శ్రీహరితో పాటు, రాష్ట్ర దివ్యాంగుల సహకార చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గడిచిన తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో దివ్యాంగుల పెన్షన్ల కోసమే సుమారు రూ.10,300కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. గత పాలకులు దివ్యాంగుల సంక్షేమమే విస్మరించారని, మానవీయ కోణంలో ఆలోచించి ఆత్మవిశ్వాసంతో ప్రతీ వికలాంగుడు బ్రతికే విధంగా రూ.500 ఉన్న పెన్షన్ దేశంలో ఎక్కడా కూడా లేని విధంగా 2014 అధికారంలోకి వచ్చాక రూ. 1500, మరోసారి 2018నుంచి 2016, ఈమధ్యనే 4016 చేసుకున్నామని అన్నారు. బీజెపి, కాంగ్రెస్ పాలించే రాష్ట్రాల్లో ఎక్కడా కూడా తెలంగాణలో మాదిరి పెన్షన్లు అందడంలేదన్నారు. కారు గుర్తును ఆశీర్వదించి ఓటేసి గెలిపిస్తే వచ్చే ఉగాది నుంచిరూ. 5016 చేసుకోబోతున్నామని, తర్వాత రూ.6016 ఇస్తామన్నారు. నియోజకవర్గంలో గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా సహకారం అందించాలని మెజారిటీతో గెలిపించాలని కోరారు. నియోజక వర్గంలో దివ్యాంగుల ఉన్నతికై రూ. కోటి వ్యయంతో ప్రత్యేక భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎండీ మున్నా, దామెర రమేష్, రావుల సత్యనారాయణ, నాయకులునరేష్, యాదగిరి, గంటా లక్ష్మి, సమ్మయ్య, కుమార స్వామి, మంగ, నాగేష్, లక్ష్మణ్, వీరాస్వామి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా**

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

నియోజకవర్గంలో గత ఐదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన సుమారు 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకొని అనేక సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ బోడకొండ వెంకటేశ్వర్లు, ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్ర రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుడిని గెలిపించుకుందాం-స్థానికేతరుడిని తరిమి కొడుదాం

- **కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి**

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**



జనగామ నియోజకవర్గంలో స్థానికుడిని గెలిపించుకుందామని, స్థానికేతరుడైన బీఆర్ఎస్ అభ్యర్థిని తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, డిసిసి అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం పట్టణంలోని 30, 13,15,16,1,14 వార్డుల్లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కూడళ్ళలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కార్యకర్తలను కోరారు. ప్రస్తుతం నియోజకవర్గంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందని, కాంగ్రెస్ మంజూరు చేసిన ఇళ్ళు మాత్రమే దర్శనమిస్తున్నాయన్నారు. పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో జనగామలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు కాలేదని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజలను ఆంధ్రులు అని కేసిఆర్ సంభోదించాడని, ఆ లెక్కన ఇప్పుడు జనగామ ప్రజలకు పల్ల రాజేశ్వర్ రెడ్డి కూడా ఆంధ్రుని కిందనే లెక్క అని చెప్పారు. స్థానికుడిని గెలుపించుకొని, స్థానికేతరుడిని జనగామ ప్రాంతం నుండి తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తుందని, వారి గారెడి మాటలను ప్రజలు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు సత్యనారాయణ రెడ్డి, సుధాకర్, మాజీ వైస్ చైర్మెన్ కంచె రాములు, మాజీ కౌన్సిలర్ రాందయాకర్‌రెడ్డి, శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కౌన్సిలర్ రాంచంద్రర్, రామగళ్ళ అరుణ, ముస్త్యాల చందర్, యూత్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఎంపిటిసి మెరుగు బాలరాజు గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, మీడియా ఇంచార్జి పిట్టల సతీష్, రంగు రవి, పాముకుంట్ల మధు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌లో చేరిక

**తెలంగాణ-కొడకండ్ల**

మండలంలోని పెదబాయి తండా గ్రామ పంచాయతీ చెందిన యువకులు మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. సాధారణంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. క్రమంలో మార్కెట్ చైర్మన్ రాము రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు కొడకండ్ల సర్పంచ్ మధుసూదన్, చెంచు రాజిరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
7
సోమవారం | నవంబర్ 6, 2023 | www.navatelangana.com

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతుండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీతోపాటు పలువురు బీఆర్ఎస్ లో చేరారు. వారికి బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గులాబీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. చేరినవారిలో తాళ్ల రాజేందర్, తాళ్ల రవీందర్ ఉన్నారు. అలాగే మంథని నియోజకవర్గంలోని తూర్పు మండలాలతో పాటు రామగిరి,కమాన్‌పూర్, మహదేవపూర్, కాటారం, ముత్తారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ గూటికి చేరుతున్నారు. పుట్ట చేసిన అభివృద్ధి, సేవయే ఆయన్ని అధిక మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు,దిలీప్ రావు,యదగిరిరావు పాల్గొన్నారు.



# ప్రజా నాయకురాలు సీతక్క గెలుపు ఖాయం

● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవళిరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

అధికార పార్టీలో లేకున్నా ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ నిత్యం వారికి అందుబాటులో ఉంటున్న ప్రజా నాయకురాలు సీతక్క ములుగు నియోజకవర్గం నుండి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందటం ఖాయమని ములుగు నియోజకవర్గ ఇంచార్జి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కుచన రవళిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయ రాంరెడ్డి అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రవళి రెడ్డి



మాట్లాడుతూ బంగారు తెలంగాణ చేస్తానన్న కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. దళితుణ్ణి ముఖ్యమంత్రిని చేస్తా అని మాయ మాటలు చెప్పిన మహనీయుడని విమర్శించారు. రెండవ సారి జరిగిన ఎలక్షన్ల ముందు నిరుద్యోగ యువతీ యువ కులకు నిరుద్యోగభృతి ఇస్తాం, దళితులకు మూడు ఎకరాల భూమి, కేజీ టూ పీజీ తదితర హామీలు ఇచ్చి అమలుచేయలేదని అన్నారు. ఇప్పుడు మూడోసారి కూడా అమలుకానీ హామీలతో మాయమాటలు చెప్పి అధికారం కోసం డబ్బు సంచులతో ఎలక్షన్ కు వస్తున్నా రని అన్నారు. సీతక్కను టార్గెట్ చేస్తూ అన్ని విధాలా భయ భ్రాంతులకు గురిచేస్తూ డబ్బులతో కాంగ్రెస్ నాయకులను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. మండలం లో సీతక్కకు అత్యధిక మెజారిటీ తీసుకొచ్చే విధంగా పార్టీ ఆరు గ్యారంటీ పథకాల గురించి తెలియజేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్నీ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ నాయకులు,



## కాంగ్రెస్ తోనే అందరికీ సమన్యాయం

నవతెలంగాణ - కాటారం

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. ఆదివారం కాటారం మండలం గుమ్మళ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంకణాల సురేందర్, ఉపాధ్యక్షులు తోడె రవి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శేఖర్, పెద్ద సమ్మిరెడ్డి, చల్ల మోహన్ రెడ్డి, కంకణాల రవీందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి దుద్దిళ్ల శ్రీను బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయం కొరకు నెల రోజుల పాటు శ్రమించాలని శ్రీను బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కంకణాల లత రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో 50మంది చేరిక

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం అన్నారం గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీ బీజేపీ కిచెందిన 50మంది మంథని ఎమ్మెల్యే డి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. సర్పంచ్ రమాదేవి శేఖర్ రెడ్డి అన్నారం ఎంపిటిసి మంచినీళ్ల దుర్గయ్య, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీరం బాబు, గ్రామ యువత సమక్షంలో కాంగ్రెస్‌లో వారు చేరారు. వారందరికీ కండువా కప్పి పార్టీలోకి శ్రీధర్‌బాబు ఆహ్వానించారు.



## అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి

● నాయకుల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని మల్లారం,రుద్రారం, తాడిచెర్ల, ఎడ్లపల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఆరు గ్యారంటీలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నిరుపేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.ఇందుకు మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ బాబునే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు,సంగ్గెం రమేష్,సర్పంచ్ జనగామ స్వరూప బాపు, జంగిడి శ్రీనివాస్, బొబ్బిలి రాజు, కేశారపు చెంద్రయ్య,జంగిడి సమ్మయ్య,బండి స్వామి,బండి సుధాకర్, ఇందారపు ప్రభాకర్, సదయ్య, రాజునాయక్, రూపేస్ రావు,లింగన్నపేట శ్రీదర్, రమేష్, లింగయ్య, అబ్దుల్ అకీమ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాడు మళ్లీ గెలిపించాలి : ఎంపీపీ, జెడ్పీటీసీ

నవతెలంగాణ-టేకుమట్ల







భూపాలపల్లి నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని మళ్లీ ఆదరించి గెలిపించండని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని దుబ్బాల, కుందనపల్లి గ్రామాలలో ఆదివారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యం లో ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గడపగడప తిరుగుతూ ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర వెంకట రమణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్య క్రమంలో గండ్ర వైశాలి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, సర్పంచ్ లు పోలాల సరోత్తమ్ రెడ్డి ,అడగాని లతా రామారావు, పొన్నం కోమల చంద్రయ్య, చదువు మధురా మహేందర్ రెడ్డి,నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, బిల్లా కంటి ఉమేంద్రరావు, ఎంపీటీసీలు సంగి రవి, ఆది సునీత రఘు, బిక్కినేని అనిత సంపత్ రావు, సారయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

### పుట్ట మధుకర్‌కు మద్దతుగా ప్రచారం

మహాదేవపూర్ : మండల కేంద్రము లో బీఆర్ఎస్ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి,పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు ఆదివారం గడప గడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో కార్యక్రమాన్ని చేపట్టారు. మహదేవ పూర్ మండల నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే గెలిచేది పుట్ట మధునే అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వృథా చేసుకోవద్దని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు.

### గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం

మహదేవపూర్ : మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్ మ్యానిఫెస్టో, ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు హామీలను గడప గడపకు ప్రచారం చేశారు. మంథని అభివృద్ధికి పాటుపడే నాయకుడు పుట్ట మధు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని శ్రీపతిబాపు కోరారు. ఒకసారి ఓటు వేసి ఐదు ఎండ్లు సేవ చేసే నాయకుడిని ఎమ్మెల్యే గా ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు జవాబుదారీగా మీ పాలకుడు ఉండాలంటే ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

మహదేవపూర్ : మండల్ ఎల్కేశ్వరం గ్రామంలో వైస్ ఎంపీపీ బండం పుష్పలత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి బీఆర్ఎస్ మేనిఫెస్టో గురించి ప్రతి ఇంటికి వెళ్లి చెప్పడం జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు చేసిన అభివృద్ధి సేవల గురించి అలాగే చేయబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రతి గడపగడపకు తిరిగి ప్రజలకు వివరించారు. వైస్ ఎంపీపీ బండం పుష్పలత లక్ష్మారెడ్డి, ఎల్కేశ్వరం సర్పంచ్ ఎమ్మటి శెట్టి మల్లక్క కిష్టయ్య పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బక్కయ్య, యువత అధ్యక్షులు సాగర్, సీనియర్ నాయకులు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంతో సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే సంక్షేమ పథకాలు అందుతా యని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం ప్రచారంలో భాగంగా మండలంలో దబ్బగట్టు, మల్లారం,తాడిచెర్ల గ్రామాల్లో కెసిఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ఇకటింటా ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేయడం పుట్ట మధూకర్‌తోనే సాధ్యమవుతాయన్నారు. పేద ఆడబిడ్డలకు పెళ్లిళ్ళు, నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటున్నారని చెప్పారు. మంథని గడ్డపై గులాబీ జెండా ఎగరేలా ప్రతి ఒక్కరు ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు,నాయకులు చేప్యాల రామారావు, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్,సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, రాజేశ్వరరావు, మండల బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-టేకుమట్ల

మండలం లోని రాఘవపూర్ గ్రామంలో ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్ర మంలో చిట్యాల మండలం ఒంటిప్పు తండ గ్రామానికి చెందిన శామ్యూల్ అనే వ్యక్తి వద్ద 5 లీటర్ల గుడుంబా దొరకగా గుడుంబాను పట్టు కొని అతనిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ గట్ల సుధాకర్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ అమరేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని మాదారం గ్రామపంచాయతీలో గల కాంగ్రెస్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు సింగిల్ విండో డైరెక్టర్ మహమ్మద్ అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో పుట్ట శైలజక్క సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అల్లావుద్దీన్ మాట్లా డుతూ.. సీఎం కేసీఆర్ హయాంలో మూడవసారి తెలంగాణలో బీఆర్ఎస హాట్రిక్ కొడుతుందని అన్నారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల అభి వృద్ధి, ప్రజా మేనిఫెస్టోను చూసి ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చల ఎర్రయ్య బొబ్బిలి వెంకటయ్య. పోలం సమ్మయ్య మహమ్మద్ గౌస్, పెండరీ క్రాంతి కుమార్, బెల్లంకొండ వేణు, పంతకాని చిన్న సారయ్య, పాల్గొన్నారు.

## వెంకటరమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

- మాజీ మంత్రి బసవరాజు సారయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి భూపాలపల్లి ఎన్నికల ఇన్‌చార్జి బసవరాజు సారయ్య కోరారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 30వ వార్డు రెడ్డి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమానికి తోడ్పడుతున్నారన్నారు. ఇదే క్రమంలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి



పథంలో నడిపిస్తున్న గండ్ర వెంకట రమణారెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, పైడిపల్లి రమేష్, మాడ హరీష్ రెడ్డి, బుర్ర రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సత్తన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావును అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కోరారు. ఆదివారం భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 20, 21వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీశ్రీతీ, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుశ్రీఅ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను వివరించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి గండ్ర సత్తన్న గెలుపుకై పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, కౌన్సిలర్లు ముంజాల రవీందర్ గౌడ్, చల్ల రేణుక, కురిమిళ్ళ రజిత శ్రీనివాస్,వార్డుల నాయకులు నగునూరి రజినీకాంత్ గౌడ్, నగవత్ ప్రభాకర్, వార్డు కమిటీ అధ్యక్షులు నోముల నారాయణ, షేక్ ఇజాజ్,వార్డు యూత్ అధ్యక్షుడు దిలీప్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టేవాడ సురేష్, వార్డు కమిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల కిష్టయ్య,పిక్కల సారయ్య, అనుప్, రాజబాబు, పాషా, గుమ్మడి వెంకన్న, బీర్ చంద్ నాయక్, ముంజాల నిర్మల, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## తనిఖీకి పుట్ట మధుకర్ సహకారం

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అన్ని చోట్ల ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పా టు చేసి ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అందులో భాగంగానే మండలంలోని కొయ్యూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టువద్ద మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ వాహనా నంతోపాటు వెంట ఉన్న వాహనాలన్నింటిని పోలీసులు తనిఖీలు చేశారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి పుట్ట మధుకర్ సహకరించగా వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసుల విధులకు ఎటువంటి ఆటంకం కలగ కుండా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ వాహనం పరిశీలనకు సహకరించారు. ఎన్నికల వేళ అక్రమ రవాణాను అడ్డుకోవడమే లక్ష్యంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన నేపథ్యంలో పోలీసుల పనితీరు పట్లపుట్ట మధుకర్ అభినం దనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు.

## గుడుంబా విక్రయిస్తే పీడీ యాక్ట్

- భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



గుడుంబా విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని భూపాలపల్లి డిఎస్‌పి ఏ రాములు హెచ్చరించారు. ఆదివారం జిల్లా ఎస్పీ కిరణ్ కరే ఆదేశాల మేరకు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి పెద్ద కుంటపల్లిలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సుమారు 3,250 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ ఇక పైన ఇలాంటి గుడుంబా తయారీ మానుకోవాలని, లేదంటే పీడీ యాక్ట్‌లు బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విక్రయదారులు ప్రత్యామ్నాయ పనులు చూసుకోవాలని, దానికోసం పోలీసు శాఖ నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఇస్తామని అన్నారు. తండా మీద పూర్తి నిఘ ఉంటది అనుమానాస్పద వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రామనరసింహారెడ్డి, ఎస్ఐలు సంధ్యారాణి, మచ్చ దేవేందర్, శ్రీకాంత్ రెడ్డి పోలీసులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- నాగజ్యోతి గెలుపు పక్కా...
- మెజార్టీనే తేలాల్సి ఉంది
- అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు
- బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు



రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లలోనే రాష్ట్రాన్ని దేశంలో అగ్ర గామిగా నిలిపిన సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో వెంకటాపూర్ మండల ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 20 ముదిరాజ్ కుటుంబాలు ఆ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతేకాక చాతరాజు పల్లి బండారుపల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున ముదిరాజ్ కుటుంబ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. బండారుపల్లి గ్రామానికి చెందిన పెండెం బిక్షపతి, పోరిక రాజుల తోపాటు కొంతమంది బీఆర్ఎస్ లోకి చేరారు. ఈ సందర్భంగా పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నాగజ్యోతిని ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించినప్పటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు భారీగా చేరారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని రాను న్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఆదరించి కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిగా చేయాలని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోను ప్రతీ గడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్య పర్చాలని అన్నారు. 60ఏళ్ల పాలనలో సాధ్యం కాని హామీలను ఇప్పుడు సీఎం కేసీఆర్ పథకాలను కాపీ కొట్టి అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసగించే కుట్రలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని మరో సారి ఆదరించి ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. నాగజ్యోతి గెలుపు నియోజకవర్గంలో ఖాయమైంది కాని మెజార్టీ మాత్రమే తేలాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గై రుద్రమదేవి, వెంకటాపూర్ మండల ఎన్నికల ఇన్‌చార్జీ సాంబారి సమ్మారావు, ఎంపీపీ బుర రజిత సమయ్యగౌడ్, ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు వెంకన్న, సర్పంచ్‌లు స్వప్న, శ్రీధర్‌రావు, రామాంజాపూర్ క్లస్టర్ ఇన్‌చార్జీ కూరెళ్ల రామాచారి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు యాదగిరి, నాయకులు గండి కుమార్, భద్రయ్య, రాజు, మెట్టు సురేష్, పొంతం రాజయ్య, అనిల్, రాజన్న తదితరులు ఉన్నారు.

## ఉచిత కరెంటు వద్దన్న ములుగు ఎమ్మెల్యేకు ఓటు వేద్దామా ?

- ప్రతిపక్షాల హామీలకు గ్యారెంటీ ఎవరు
- ప్రజలే తెల్చుకోవాలి : రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు



రైతులకు 24 గంటల ఉచిత కరెంటు వద్దన్న కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యేకు ఓటు వేయద్దని, మూడు గంటలే కరెంటు చాలు అన్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని టీఎస్ రెడ్ కో చైర్మన్, ములుగు మండల ఎన్నికల ఇంచార్జ్ ఏరువ సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం ములుగు లోతట్టు గ్రామాల ప్రచారంలో భాగంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయొద్దని రైతుబంధు ఇవ్వొద్దని ఎలక్షన్ కమిషన్‌కు ఒకవైపు ఫిర్యాదు చేస్తూ మరొకవైపు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడం లేదని రైతుబంధు ఇవ్వడంలేదని ప్రజలకు చెప్పున్నారని కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గ్యారంటీల పేరుతో ఓట్లు అడిగేందుకు వస్తున్నారని మేనిఫెస్టోలో పొందుపరిచిన గ్యారెంటీలకు గ్యారెంటీ ఇచ్చే కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాసిందేవ్‌పేటలో ఆయన మాట్లాడారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే ములుగు ప్రజలు ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రెండు లక్షల కోట్ల పెట్టుబడి పెట్టుబడులు రప్పించి హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తే ఐటీ కంపెనీలన్నీ కర్ణాటక తరలించుకుపోయేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 225000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని కాంగ్రెస్ హయాంలో 10,000 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని అన్నారు.బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాంత పొలాలను గోదావరి నీళ్లతో తడిపిస్తామన్నారు.



## ప్రతాపగిరి గుట్టపై ఎస్పీల ట్రెక్కింగ్

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ప్రతాపగిరి గుట్టపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ములుగు జిల్లా ఎస్పీలు కిరణ్ ఖరే, గౌస్ ఆలం ఆదివారం ట్రెక్కింగ్ నిర్వహించారు. పాండవుల గుట్టకు ట్రెక్కింగ్ నిర్వహించినట్లుగానే ప్రతాపగిరి కాకతీయుల నాటి గుట్టకు నిర్వహించారు. వారు ఈ సందర్భంగా గొంతమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్పీఎఫ్ పోలీసు బలగాలతో పాటు పోలీసులు మఫ్టీలో బందోబస్తు నిర్వహించారు.

# కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం...

- అధికార పార్టీతో ఉంటేనే అభివృద్ధి
- ఒక్క అవకాశం ఇస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు



ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని, అధికార పార్టీతో ములుగు ఉంటేనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం అంకన్న గూడెం, జగ్గన్నగూడెం, లాలాయి గూడెం, సర్వా పూర్, రాయినిగూడెం, పెగడపల్లి, దుబ్బ గూడెం, కొత్తూరు, కాసిందేవి పేట తదితర గ్రామాల్లో నాగజ్యోతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు కేసీఆర్ తనకు ఒక అవకాశం కల్పించాడని, ప్రజలు తనను గెలిపిస్తే ప్రజా సమస్యలన్నీ తీర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పగటివేషగాళ్లు మళ్లీ వస్తున్నారని, వాళ్ల మాయమాటలు నమ్మ వద్దన్నారు. పక్క రాష్ట్రం ఛత్తీస్గఢ్‌లో రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ తదితర పథకాలు లేవని, అలాంటివారు తెలంగాణ రాష్ట్రంలో ఎలా అమలు చేస్తారని అన్నారు. ఒక్క ములుగు జిల్లాలోనే ఇప్పటి వరకు పదివేల మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించినట్టు తెలిపారు. ఛాతిసఘఢ్‌లో కేవలం 500 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని, మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే తెలంగాణలో రూ.5వేలు అందిస్తామని చెప్పారు. సౌభాగ్య లక్ష్మీ పథకం కింద 3000 ఇచ్చేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎన్నికల్లో గెలవగానే ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమై తుందన్నారు. గిరిజనేతరులకు కూడా పోడుపట్టాలతో పాటు అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు మేనిఫెస్టోలో ఈ అంశాన్ని పొందుపరిచినట్టు గుర్తు చేశారు. గోదావరి నది నదీ జలాలతో ఈ ప్రాంతం భూములకు పూర్తిస్థాయిలో తాగు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ములుగులో దివంగత మంత్రి చందూలాల్ ఓడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ములుగు జిల్లాను ఏర్పాటు చేశారని, బడే నాగజ్యోతిని గెలిపించి ముఖ్యమంత్రి కానుక ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ రెడ్ కో చైర్మన్, ములుగు ఎన్నికల ఇంచార్జ్ ఏరువ సతీష్ రెడ్డి, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్, మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, మాజీ ఎంపీపీ మసరగాని వినయ్ కుమార్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, రాయినిగూడెం గ్రామ అధ్యక్షులు రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు దబ్బాగట్ల సాంబయ్య, కొప్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

9

జయశంకర్
ములుగు - భూపాలపల్లి

సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

## యూత్ కాంగ్రెస్ మహాదేవపూర్ మండల కార్యదర్శిగా శివారపు శ్రవణ్

**నవతెలంగాణ-మహాదేవపూర్**



ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి మరియు దుద్దిళ్ళ శ్రీనుబాబు గారి అదేశాల మేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్ బొమ్మపూర్ గ్రామానికి చెందిన శివారపు శ్రవణ్‌ను ఆదివారం మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గా నియమించడం జరిగింది. అనంతరం కటకం అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, శ్రీధర్ బాబు గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐ మండల శాఖ అధ్యక్షులు షులు రంజిత్ రెడ్డి, యూత్ నాయకులు సమ్మిరెడ్డి తదితరున్నారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం

**నవతెలంగాణ-గణపురం**



సేవారత్న నేషనల్ అవార్డు అందుకున్న అవార్డు గ్రహీతలకు ఆదివారం ఆర్ఎంపీ పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. 2023 సంవత్సరానికి గాను గాంధీనగర్ గ్రామానికి చెందిన కూతురు రమణ. మండల కేంద్రానికి చెందిన వైనాల వెంకటేశ్వర్లు సేవ రత్న నేషనల్ అవార్డు అందుకున్నారు. కాగా ఆర్ఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి గుర్తింపు పొందాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శంకర్ రమేష్ ధనంజయ అజ్మత్ భాస్కర్ శివ రఘుపతి జన్నయ్య సత్యనారాయణ అన్వర్ సాంబశివుడు సంధ్య రవీందర్ గౌస్ పాషా నాగరాజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోతలు మొదలు... కొనుగోళ్లు ఎప్పుడు ?

### ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మండలంలో వరి కోతలు మొదలు ప్రారంబమయ్యాయి. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. దీంతో రైతులు ధాన్యాన్ని ఎక్కడ పోయాలో తెలియక పొలాల వద్దనే పోస్తున్నారు. పొద్దంతా అరబోసిన ఒకవేళ అకాల గాలివాన బీభత్సం సష్టిస్తే తడవకుండా టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచుతున్నారు. మండలంలో యసంగిలో 8,960 ఎకరాలు సాగు చేసినట్లుగా వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో పిఏసీఎస్, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 15 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అయితే ఇప్పటివరకు మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక్క కేంద్రాన్ని కూడా ప్రారంభించలేదు.

మండలంలో 15 గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారబించేందుకు అధికారులు సన్నద్ధమైనట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో ఇటీవల నిర్వహించిన



సర్వసభ్య సమావేశంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు ఐకెపి ఆధ్వర్యంలో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధం కావాలని, ఇందుకు సంబంధించిన ఉన్నతాధికారులతో మాట్లాడటం జరుగుతుందని ఏపిఎం కమలను ఆదేశించారు.

**అకాల భయం...**

మండలంలో ఇంకా కొనుగోలు కేంద్రాలు ప్రారబించక పోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అకాల వర్షాలు కురిస్తే తమ పరిస్థితి ఏమిటని మదనపడుతున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు వ్యాపారులు క్వింటాలు రూ.1,790 నుంచి రూ.1,950 మధ్య కొనేందుకు సిద్ధమవుతున్నారు.ఇప్పటికే తాడిచెర్ల, కొయ్యూర్, నాచారం గ్రామాల్లో వరి కోతలు మొదలయ్యాయి.

**డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలు రద్దు చేయాలి**

**దేవర్నెని రాజేశ్వర్ రావు, మంథని మార్కెట్ డైరెక్టర్**

మండలంలో ఏర్పాటు చేయనున్న డిసిఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రద్దు చేయాలి.పిఏసిఎస్, ఐకెపి సొసైటీల అభివద్ధికి ప్రోత్సహించాలి.ప్రతి సంవత్సరం డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తరుగు పేరుతో అధిక ధాన్యం తూకం వేస్తూ నిరుపేద రైతులను నిలువునా ముంచుతూ అందినకాడికి దోచుకుంటున్నారు.

**ప్రపోజల్ పంపాం : సంతోష్,**

**తాడిచెర్ల పిఏసిఎస్ కార్యనిర్వహణాధికారి**

తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ఆధ్వర్యంలో ఈ రబీ సీజన్ 12 కొనుగోలు కేంద్రాల ప్రారంభం కోసం ప్రపోజల్ పంపాము.ప్రపోజల్ వచ్చాక కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దనసరి సీతక్క

**నవతెలంగాణ - ములుగు**

మల్లంపల్లి మండల చెందిన అమత రఘు అనే అమ్మాయి అనారోగ్యంతో మతి చెందగా వారి కుటుంబాన్ని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే దనసరి సీతక్క ఆదివారం పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.





## కాంగ్రెస్ వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ బీఆర్ఎస్‌లో చేరిక

**నవతెలంగాణ-మహాదేవపూర్**

మండలంలో లెంకలగడ్డ గ్రామానికి చెందిన ప్రస్తుత కాంగ్రెస్ వార్డ్ మెంబర్ లింగి మధుకర్, మాజీ సర్పంచ్ చీడం ముత్తయ్య వారితోపాటు 15 మంది కార్యకర్తలు ఆదివారం పలిమెల మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి , మహాదేవపూర్ మండల శాఖ అధ్యక్షుడు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అగ్గు శ్రీనివాస్, ఫ్యాక్స్ డైరెక్టర్ లింగంపల్లి మాధవరావు, కాటారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొంపెల్లి సత్యనారాయణరావు, మడప నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోసం సర్పంచ్ మొక్కులు

**నవతెలంగాణ-టేకుమట్ల**

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అధిక మెజారిటీతో గెలవాలని కోరుతూ ఆదివారం సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకున్నట్లు మండలంలోని సోమనపల్లి గ్రామ సర్పంచ్ ఉద్దామారి మహేష్ యాదవ్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండ్ర గెలుపునకు అహర్నిశలు కష్టపడతామని, ఆయన గెలిచిన తరువాత నిలువెత్తు బంగారం ( బెల్లం ) సమర్పించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యువజన నాయకుడు అబ్బేంగుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయండి : ఎమ్మార్పీఎస్

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

ఈనెల 11న హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల అధ్యక్షుడు కేశారపు నరేశ్ ఆధ్వర్యంలో కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథులు నరేంద్ర మోడీ, మందకష్ణ మాధిగ హాజరుకానున్నారని తెలిపారు. ఈ సభకు మండలంలో ఉన్న మాదిగ మాదిగ ఉప కులాలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ బొల్లి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పట్టు విజయ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ భూపాలపల్లి డివిజన్ ఇంచార్జ్ గాజుల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి డివిజన్ ఇంచార్జ్ అంతకుల సురేష్ మాదిగ, యువసేన జిల్లా ఇన్చార్జి మంద తిరుపతి మాదిగ కాటారం డివిజన్ ఇంచార్జ్ చంద్రగిరి అశోక్ మాదిగ, కాటారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంతిని చిరంజీవి తదితరులు పాల్గొన్నార్ను

## కరపత్రాలు ఆవిష్కరణ

**నవతెలంగాణ-మహాదేవపూర్**

నవంబర్ 11న హైదరాబాద్ నగరంలోని పారేడ్ గ్రౌండ్‌లో మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో ఛలో హైదరాబాద్ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగతో కలసి ఇఎంఎస్పి ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్చార్జ్ బొల్లి బాబు మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కోరాఉరు. మాదిగ,ఉపకులాలా విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథి: నరేంద్ర మోడి భారత ప్రధానమంత్రి వస్తున్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బట్టు విజయ్ కుమార్ మాట్లాడుతూ.... రాజకీయ రంగంలో అమలు అవుతున్న లిఎస్సీ రిజర్వేషన్ల ఫలాలను జనాభా ప్రతిపాదనక ఎస్సీలలోని అన్ని కులాలకు పంచాలన్నారు. అందుకు ఎస్సీ వర్గీకరణ ద్వారానే తప్ప మాదిగ,ఉప కులాల ప్రజలకు విద్యా,ఉద్యోగ, సామాజిక,ఆర్థిక రాజకీయ రంగాల్లో అభివృద్ధి లోకి రావడానికి వేరే మార్గం లేదన్నారు. గత 29 ఏళ్లుగా అలుపెరగని పోరాటం జరుగుతున్నది అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి %వీక్ష్మూరా% భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ అంతడుపుల సురేష్ మాదిగ కాటారం డివిజన్ ఇంచార్జ్ చంద్రగిరి అశోక్ మాదిగ, మంథని రవితేజ చింతకుంట్ల సదానందం లింగాల సాగర్ నల్లబూగ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులు ఎటువైపు ?

**అధికార పార్టీ తీరుపై అసంతప్తి**

**స్వతంత్రం అభ్యర్థులుగా**

**బరిలోకి దిగే అవకాశం...**

**నవతెలంగాణ-మంగపేట**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని రాష్ట్రం సిద్దించిన అనంతర కాలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గా ఏర్పడిన ఉద్యమకారులు ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ వైపు వెన్ను దన్నుగా ఉంటారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. మొదటి నుండి బిఆర్ఎస్ పార్టీకి సానుభూతి పరులుగా ఉన్న ఉద్యమకారులు ప్రస్తుతము బిఆర్ఎస్ తీరుపై అసంతప్తిగా వున్నట్లు సమాచారం. కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులకు సరియైన గుర్తింపు లభించకపోవడంతోనే వారు బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నట్లు తెలిసింది. తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి కుటుంబాల్లో కేవలం. సగం మందికే ఈ రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేసి మిగిలిన కుటుంబాలను పట్టించుకోకపోవడం, రాష్ట్ర సాధనలో అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఉద్యమకారులను తగిన గుర్తింపును ఇవ్వక పోవడం వల్ల బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల సంధర్భంగా సహకరించ కూడదని నిర్ణయించుకున్నట్లు వినికిడి. గతంలో వీరు తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేసి పది వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ఈ విషయాన్ని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేయగా ప్రస్తుతం ఏ పార్టీ ఈ విషయాన్ని ప్రస్తావించకపోవడం విశేషం. ఇదే కాక తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారులకు ఉద్యోగాల్లో 20 శాతం కోటా కేటాయించాలని అలాగే ఉద్యమకారులకు ఉచిత బస్సు, ట్రైన్ పాసులను, ఆరోగ్య కార్డులను ఇవ్వడంతో పాటు ప్రభుత్వాలు ప్రవేశ పెట్టె సంక్షేమ పథకాలలో 20 శాతం ప్రత్యేక కోటా కేటాయింపు చెయ్యాలని డిమాండ్ చేశారు. కాగా ఈ అంశాలు ఏ పార్టీ మ్యానిఫెస్టోలో లేకపోవడం ఏ ఒక్క నాయకుడు మాట్లాడక పోవడంతో గత నెల 29 వ తేదీన మంగపేట మరియు చుట్టు ప్రక్కల గల మండలాలకు చెందిన సుమారు 350 మంది తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు తాడ్వాయి మండలం శ్రీ మేడారం సమ్మక్క సారమ్మల గ్రామంలో రహస్య సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ సమావేశంలో వారు తమ డిమాండ్లకు అంగీకారం తెలిపే పార్టీలకు సహాకరించాలని లేని పక్షంలో తమ ఉద్యమకారుల నుండే అర్హులను గుర్తించి స్వతంత్ర అభ్యర్థిగా ములుగు నియోజకవర్గం నుండి పోటీలో నిలపాలనే యోచన చేసినట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ పార్టీ వారి ఊసుతీయడం లేదు. నామినేషన్ల గడువు కూడా దగ్గర పడుతుంది ఇన్నాళ్లు తెలంగాణ సెంటిమెంట్ గా బిఆర్ఎస్ పక్షాన నిలిచిన ఉద్యమకారులు మరి ఆ పార్టీకే అండగా ఉంటారా మరేదైనా ఇతర పార్టీలకు చేయుతనిస్తారా, తామే పోటీలో నిలుస్తారా అనేది మరో వారం రోజుల్లో నామినేషన్ల గడువు ముగింపు నాటికి తెలుస్తుంది.

## భూ నిర్వాసితులకు పునరాసం కల్పించాలి

**మానవ హక్కుల వేదిక**

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం బ్లాక్-1 ఓసిపి ఉపరితంలో భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తి పరిహారంతో పాటు, పునరావాసం కల్పించాలని మానవ హక్కుల వేదిక నిజనిర్ధారణ బందం డిమాండ్ చేసింది.ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో తాడిచెర్లలోని డేంజర్ జోన్లో విస్తతంగా పర్యటించారు. నిర్వాసితుల సమస్యలపై అరా తీశారు. ఈ సందర్భంగా



మాట్లాడారు. డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లకు, భూములకు పరిహారం,ఆర్అండ్ఆర్ ప్యాకేజి, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఓసిపి దెబ్బలతో ఇండ్లు, ఇంటి గోడలు కులుతు న్నాయన్నారు. పదేళ్లుగా నిర్వాసితులు నరకయాతన అనుభవిస్తున్న రెవెన్యూ, జెన్కో అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లకు, భూములకు పరిహారం,ప్యాకేజి ఇవ్వకపోవడమే కాకుండా అభివద్ధి సైతం కుటుంపడిందన్నారు. ఇప్పటికైనా నిర్వాసితులకు న్యాయం చేయాలని లేదంటే మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో నిర్వాసితుల తరుపున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంజిత్, రాజన్న,ప్రశాంత్,ఏసు బాబు పాల్గొన్నారు.

## సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు లపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్



చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేసి తమ దష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## మంథని అసెంబ్లీ బరిలో చల్ల నారాయణరెడ్డి

**నవతెలంగాణ - కాటారం**

మంథని అసెంబ్లీ నియోజకవర్గ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లుగా కాటారం సింగిల్ విండో చైర్మన్ చల్ల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గారెపెల్లి స్వగహంలో తన అనుచరులు, కార్యకర్తలతో చర్చించి నిర్ణయాన్ని తీసుకున్నట్టుగా పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసీ నియోజకవర్గంలో నెలకొన్ని ప్రజా సమస్యలను,ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటూ వస్తున్నా ప్రజల ఆశీర్వాదంతో, ప్రజల అభీష్టం



మేరకు ప్రజా క్షేత్రంలో బరిలో నిలవాలని నిర్ణయించి మంథని నియోజకవర్గంలో పోటీ చేస్తున్న, నియోజకవర్గ ప్రజలు నా వెన్నంటే ఉండి, నన్ను నడిపిస్తున్న వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ, మంథని నియోజకవర్గంలో విజయ ఢంకా మోగిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దుర్గం మల్లయ్య, డోలి అర్జయ్య, కేతిరి రాజయ్య, అయిత వీరారెడ్డి, తోడే వీరన్న, రామ్ శెట్టి తిరుపతి, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు..

## అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

**మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట**

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

అధైర్య పడవద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ అన్నారు.మండలంలోని ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ అక్కల రాజేశ్వరి భర్త అక్కల కత్తరసాల ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం దశదిన కర్మ కార్యక్రమానికి పుట్ట హాజరై కత్తెరసాల చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అధైర్య పడవద్దు అన్నివిధాలా అండగా ఉంటా మన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కొయ్యూర్ సర్పంచ్ సిద్ది లింగమూర్తిని పరమార్శించారు. ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, రైతుబందు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, కోప్షన్ అయూబ్‌ఖాన్, చేప్యాల రామారావు,రామన్న యాదవ్, పులిగంటి నర్సయ్య, తాజొద్దీన్, యాదగిరిరావు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

**నవతెలంగాణ-గణపురం**

మండల కేంద్రానికి చెందిన.కడాసుల లింగయ్య ఇటీవలే మతి చెందగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు బియ్యం బస్తాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు గుర్రం తిరుపతి గౌడ్, మత్స్య శాఖ డైరెక్టర్ చాడ కిష్టస్వామి ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్, సీనియర్ నాయకులు డాక్టర్ గంజి జన్నయ్య, వైనాలా వెంకటేశ్వర్లు, గాజర్ల చింటూ గౌడ్,అల్లం స్వామి, అల్లం రవీందర్,పాశికంటి రామకష్ణ, రావుల సురేష్,సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి సీనియర్ నాయకులు తిరుపతి రాజీనామా

**నవతెలంగాణ- కాటారం**

భూపాలపల్లి జిల్లా కాటారంలో బీజేపీ సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి బిజెపికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా నాయకునిగా వివిధ పదవులు పార్టీకి ఎంతో సేవ చేయడం జరిగిందని తెలిపారు. బిజెపి పార్టీలో దళిత నాయకత్వానికి విలువ లేదని ఆరోపించారు. త్వరలో కార్యకర్తలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను వెల్లడిస్తానని దుర్గం తిరుపతి పేర్కొన్నారు.



## సొంత గూటికి బెగ్లూర్ కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-మహాదేవపూర్**

మండలంలోని బెగ్లూర్ గ్రామానికి చెందిన ముత్యాల మల్ల గౌడ్, ఆగే సంపత్ బీఆర్ఎస్ పార్టీ లో చేరగా, ఆ పార్టీ విధానాలు నచ్చక తిరిగి ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అలాగే మండలంలోని కాళేశ్వరం కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి పోయిన మహిళలు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహిళా మండలాధ్యక్షురాలు బందెల సత్తమ్మ ఎస్సీ సి సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలు, మహిళా నాయకురాలు ఎంత శతి అంకమ్మ, రాజేశ్వరి, పద్మ, శశికళ, చకినారపు, ద్రాజశేఖర్ పాల్గొన్నారు.

**20మంది కాంగ్రెస్‌లో చేరికలు**

మండల కేంద్రానికి చెందిన మండల రజక సంఘ సభ్యులు 20మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానంచారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ

**నవతెలంగాణ-మహాదేవపూర్**

మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఏఐసీసీ సెక్రెటరీ, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాళేశ్వరం ( పూసుకు పల్లి ) గ్రామం వార్డు సభ్యురాలు స్వరూప, మాజీ వార్డ్ సభ్యులు చంద్రు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మెంగాని అశోక్, గందేసిరి సత్యనారాయణ, మగాయి లక్ష్మణ్, లేతకారి రవి తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్ కు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బిజెపి ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు అనిల్, ఓబీసీ డివిజన్ అధ్యక్షుడు ఆడెపు అశోక్, మాజీ వార్డు సభ్యులు హైమావతి, సునీత, తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్ 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ శాఖ అధ్యక్షుడు పసులాది మల్లయ్య నాయకులు స్టాలిన్, సమ్మక్క ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

**నవతెలంగాణ-పర్వతగిరి**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలానికి చెందిన ఏనుగల్లు గ్రామంలో ఆదివారం మాల కాలనీకి చెందిన 150 మంది బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన కుటుంబాలు కార్యకర్తలు ఆదివారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు కండువా కప్పి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఒగ్గుల సమ్మయ్య, వీరాస్వామి,ఎస్సీ కాలనీ కి చెందిన మాసాని మాదార్, శ్రీను ఆధ్వర్యం లో నేతృత్వంలో పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖరయ్య, నాయకులు గిద్దె దయాకర్ రెడ్డి, దమ్మిశెట్టి రాజు, మాసాని భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



### గోపన పల్లి లో ..

మండలం లోని గోపన పల్లి కి చెందిన బీ ఆర్ ఎస్ నాయకులు ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కే ఆర్ నాగరాజు నివాసం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జున గ్రామ ఎంపీటీసీ సురా రమేష్ సమక్షంలో చేరారు. బీ ఆర్ ఎస్ పార్టీ నుండి వర్యాల రవికిరణ్,కాంబోజు రమేష్, బోయిని నరేష్,సంగ రవి చందర్,నాంపెల్లి రవి,బెల్లం రాజు,బెల్లం దేవేందర్ ,బెల్లం జాన్,చెట్టే రవి మల్యాల హరీష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రతన్ రావు, బొంపెల్లి దేవేందర్ రావు గ్రామ నాయకులు బెల్లం కుమారస్వామి, ఎండీ పాషా ఎండీ సలీం పాషా, ఉపాధ్యక్షులు బెల్లం రాజు, బి సి సెల్ అధ్యక్షులు బెల్లం కుమారస్వామి, గ్రామ యూత్ అధ్యక్షులు కారింగుల రాము, సోషల్ మీడియా అధ్యక్షులు,రొడ్డ వేణు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద రవీందర్ మిట్టపల్లి నాగరాజు,కాసు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

**సంగెం:**

మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొట్టం సంపత్, కుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజమల్లు, చిర్ర సునీల్, చింతలపల్లి సొసైటీ డైరెక్టర్ కొమురుమల్లు రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. నర్సానగర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి అజ్మీరరవి, వెంకన్న, ఒడెల రాజమౌళి, జనార్దన్,అనుముల రాజు, ఆవునూరి రాజు, వేణు, రవీందర్, వెంకన్న సంతోష్ తదితరులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు.



# రెచ్చగొట్టి విద్వేషాలు సృష్టిస్తే అప్రమత్తంగా ఉండాలి: జడ్పీటీసీ

**నవతెలంగాణ-సంగెం**

ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొట్టడం, విద్వేషాలను రేకెత్తించడం పనిగా పెట్టుకున్నాయని ఇలాంటి పార్టీల పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని గవిచర్ల, కాట్రపల్లి గ్రామాల్లో మండల బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి అధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ మాట్లాడుతూ పరకాల నియోజవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా చల్లా ధర్మారెడ్డి ముందుకు



సాగుతుంటే,అభివృద్ధి నిరోధకులుగా ఉన్న ప్రతిపక్ష పార్టీలకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పి, ప్రజా అభివృద్ధి కోరుకుంటూ నిత్యం ప్రజల్లో ఉండే బిఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి,నర్సంచ్ దొనికెల రమాశ్రీనివాస్,ఎంపీటీసీ గాయపు ప్రద్యూర్న భాస్కర్ రెడ్డి,నాయకులు కర్ర రాజిరెడ్డి,చొల్లేటి ప్రతాపరెడ్డి,రావుల రాజు,వర్యాల రవి,చిర్ర రాజు,చింతిరెడ్డి భరత్ రెడ్డి,బండెల రమేశ్ బాబు, అభిలాష్, రమేష్,గుగులోత్ వెంకన్న,గ్రామ యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం.. ముమ్మరంగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం







**నవతెలంగాణ-వర్ధన్నపేట**

సమగ్ర అభివృద్ధి జరగాలంటే టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ రెండోవ డివిజన్ కౌన్సిలర్ తోటకూర రాజమణి అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మున్సిపల్ పట్టణం కేంద్రంలోని రెండవ డివిజన్లో తోటకు రాజమణి, ఎడవ డివిజన్లో పాలకుర్తి సుజాత సారంగపాణి, 9వ డివిజన్ కౌన్సిలర్ మంచాల రామకృష్ణ, పదో డివిజన్లో తుమ్మల రవీందర్, 11వ డివిజన్లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఏలేందర్రెడ్డిలు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మవద్దని తెలిపారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు, కరెంటు, మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేకపోయిందో ఒకసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఆచరణకు సాధ్యం కానీ హామీల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని తెలిపారు. బాధ్యతాయుతమైన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతోనే ప్రజలకు భరోసా అన్నారు. . ఆరూరి రమేష్ ను ఎమ్మెల్యేగా ఆదరిస్తే ఎల్లవ్వుడూ అందుబాటులో ఉండి కెసిఆర్, కేటీఆర్ ల సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రఫీ, కొండేటి సంపత్, హనుమకొండ లక్ష్మి సుధాకర్ కంచర్ల రవి పసునూరి క్రాంతి, మర్రిపుడగల ప్రసాద్ , శ్రీనాథ్, గడ్డం సంతోష్, కందుకూల నరసయ్య, గోధుమల మధు, మంగలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### వినూత్న రీతిలో బీ ఆర్ ఎస్ మహిళా నాయకుల ప్రచారం

**పర్వతగిరి:**

వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గెలుపు కోసం బీ ఆర్ ఎస్ నాయకులు మండల కేంద్రం లో ఆదివారం వినూత్న రీతిలో ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా వారు నేరుగా రైతుల పంట పొలాల్లోకి వెళ్లి కేసీఆర్ బీమా, అన్నపూర్ణ సన్న బియ్యం, ఆసరా పింఛన్, రైతుబంధు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, కేసీఆర్ ఆరోగ్య రక్ష, సౌభాగ్య లక్ష్మీ, 400 కి గ్యాస్ సిలిండర్, మహిళా సంక్షేమాలకు సొంత భవనాలు తదితర అంశాలపై ప్రతి ఓటరు వద్దకు వెళ్లి కేసీఆర్ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ కమల,మాజీ ఎంపీపీ రంగు రజిత, చౌట పల్లి ఎంపిటిసి మట్ట పల్లి లావణ్య, బరిగెల విజయ తదితర మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.

### ఆరూరి గెలుపే ధ్యేయంగా కృషి చేయాలి

**పర్వతగిరి:**

వర్ధన్నపేట బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరుతూ మండలం లోని ఏ బి తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా వీరన్న నాయక్ ఆధ్వర్యం లో జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ నేపథ్యంలో చాంప్లా తండా నుండి పది మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీ ఆర్ ఎస్ పార్టీలో చేరినట్లు వీరన్న నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మాలోత్ ప్రమీల గోపి నాయక్,ఎంపిటిసి లు మౌనిక రాజు, ముద్రబోయిన సుభాషిణి వాసు,ఉప సర్పంచ్ శ్యామల వెంకట్రామరెడ్డి,చింత నెక్కొండ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### గొప్ప విజన్ ఉన్న నాయకుడు పెద్ది

**ఖానాపురం:**

నియోజకవర్గం అభివృద్ధికి పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకుని, నియోజకవర్గ అభివృద్ధి విజన్ గా పెట్టుకుని ముందుకు సాగుతున్న అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి అని ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు అన్నారు. ఈసందర్భంగా వారు మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామంలో బొడ్రాయి వద్ద పెద్ది సుదర్శన్ రెడ్డి గెలవాలని ప్రత్యేక పూజలు చేసి, అనంతరం ప్రచారం ప్రారంభించారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, నియోజకవర్గ అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్న పెద్ది సుదర్శన్ రెడ్డిని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి రెండవసారి ప్రజలు ఆశీర్వదించాలని ఈసందర్భంగా వారు ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ,ఉప సర్పంచ్ మేడిద కుమార్,సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్,గ్రామపార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్,నాయకులు పెద్దమ్మ గడ్డ గ్రామ పార్టీ ఉప అధ్యక్షులు కుంచం వెంకన్న, వార్డు మెంబరు రాజమణి సాంబయ్య, వల్లపు శీను, నామాల రవి, రంగయ్య, ఒర్సు రవి, కోడూరు స్వామి, బాబు, శీను, దేవేందర్, బిచ్చం, కూరపాటి రామ్మూర్తి, ఎకంబరం, ములుగురి సురేష్, రవి, మొగిలి, కొత్తూరు రవి, వల్లపు ఎల్లయ్య నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో రోజు రోజుకు పెరుగుతున్న కాంగ్రెస్ ప్రచార హోరు

**నవతెలంగాణ-పర్వతగిరి**



వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ నాగరాజు గెలుపు కోసం పర్వతగిరి మండలం లోని ఆయా గ్రామాల్లో రోజు రోజుకు ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రతీ కార్యకర్త అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈక్రమం లో మండలం లోని ఏనుగల్లు గ్రామంలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి గడప గడప వెళ్తూ , ప్రచారం కొనసాగించారు.అలాగే మండలం లోని కల్లెడ,దౌలత్ నగర్ లో బి సి సెల్ మండల అధ్యక్షుడు ఆడెపు కుమార స్వామి ఆధ్వర్యం లో పర్వతగిరి లో కూసం రాంచందర్, చింతనెక్కొండ లో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యం లో, బూరుగుమళ్ల, హటియా తండా,భట్టు తండా లలో ఆయా గ్రామాల స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని హెూరా గా ప్రచారం నిర్వహించారు.

### నెక్కొండలో ఇంటింటి ప్రచారం

**నెక్కొండ:**

నెక్కొండ పట్టణం లోని 7,8,9వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నెక్కొండ క్లస్టర్ ఇంచార్జ్ ,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ బూత్ కమిటీ నాయకులతో ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా నెక్కొండ క్లస్టర్ ఇంచార్జి పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోకుండా ,ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి కి మద్దతిచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ ,కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బండి శివ, రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, పోలిశెట్టి భాను ప్రకాష్, రామారపు రాము, చల్లా శ్రీపాల్ రెడ్డి, కదురు సాంబయ్య, ఐలయ్య, నాగయ్య, నరేష్, షఫిక్,పాషా, ఇబ్రహీం ఖాన్, గౌతమ్, శ్రీకాంత్, మోతే విక్కీ, చైతన్య కష్టం రాజు, ఉమామహేశ్వర రావు, రాజశేఖర్, రాజేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
11
హనుమకొండ
సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి.. అవకాశం ఇవ్వండి

వతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రా బో యే ం ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా నాయిని రాజేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆదివారం నాయిని రాజేందర్ రెడ్డి తరఫున నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిచిన దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివద్ధికి ఏమాత్రం తోడ్పాటు అందించలేదని, పేద ప్రజలకు ఇస్తానని కట్టించిన డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదని, ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు, నాళాల ప్రక్రియను సరైన పద్ధతిలో నిర్వహించన%శీ%దువలన, వరదలు వచ్చినప్పుడు ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతానికి ముఖ్య కారకుడు అని ఆయన ఆరోపించారు. సమస్యలన్నింటికీ పరిష్కారం దొరకాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట డివిజన్ నాయకులు ప్రజలు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్‌నాగరాజుకు బీ-ఫాం అందజేత

నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజుకు అదిష్టానం ఆదేశాల మేరకు ఆదివారం బీ-ఫాం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ చేతుల మీదుగా కేఆర్.నాగరాజు బీ-ఫాంను ఆయన ప్రతినిధికి అందజేశారు.

## డివిజన్ కేంద్రంలో ఇరుకు గల్లులతో ఇబ్బందులు

### విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన లారీ..తప్పిన పెనుప్రమాదం

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో ఇరుకు రోడ్లతో ఇబ్బందులు తప్ప డంలేదని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగు ణంగా రోడ్లు విస్తరి ంచాల్సిన అది. కారులు, ప్రజాప్రతి నిధులు ఆ దిశగా ప్రయ త్నాలు చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఇండ్లు నిబందనలకు విరుద్దంగా సెట్ బ్యాక్ కాకుండా నిర్మాణాలు చేపడుతూ ప్రజలకు ఇబ్బందికలిగే విధంగా ఇంటి యజమానులు డబ్బు, పలుకుబడిని ఉపయోగించి పనులు చక్కబెట్టుకోవడంతో రహదారుల విస్తరణ సాధ్యం కావడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా పురాతన భవనాల కూల్చివేతకు కార్పోరేషన్ అధికారులు ఇంటి యజమానులకు నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేపట్టాల్సి ఉండగా నిద్రమత్తులో ఉంటున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబందిత కార్పోరేషన్ ఉన్నతాధికారులు నూతనంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్న ఇప్పటికే చేపట్టిన వారి ఇండ్లను పరిశీలించి నిబందనల ప్రకారం సెట్ బ్యాక్ కాకుండా నిర్మాణాలు చేపట్టిన వారితో పాటు శిథిలావస్తలో ఉన్న పురాతన భవనాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ఇరుకు రోడ్లతోనే ప్రమాదం

గ్రేటర్ 66వ డివిజన్ శివాజీ నగర్‌లో ఇరుకు రోడ్లతోనే ఓ డీసీఎం లారీ విద్యుత్ స్తంబాన్ని ఢీకొట్టడంతో విద్యుత్ స్తంబం పూర్తిగా విరిగిపోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ ప్రసారం ఉన్న 33 కేవీ విద్యుత్ లైన్ స్తంబం కూలిపోవడంతోనే విద్యుత్ వైర్లు లారీపై పడి ఎవరికి ప్రాణనష్టం కలగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఒకవేళ రహాదారిలో ప్రయాణిస్తున్న పాదాచారులు, వాహనదారులు, ఇండ్లపై విద్యుత్ తీగలు తెగిపడితే పెను ముప్పు వాటిల్లడమేకాకుండా ప్రాణనష్టం కూడా సంబవించేందని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కార్పోరేషన్ అధికారులు తక్షణమే స్పందించి డివిజన్‌లోని ప్రధాన రహదారుల విస్తరణ చేపట్టి రహదారులకు ఇరువైపుల ఉన్న విద్యుత్ స్తంబాల వల్ల ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇక కార్పోరేషన్ అధికారులు ఏవిధంగా స్పదింస్తారో వేచి చూడాల్సిందే..




# అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తా: కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి





నవతెలంగాణ-పరకాల

పరకాల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అవకాశం కల్పిస్తే పరకాల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తానని పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రచార కార్యక్రమంలో భాగంగా మొదట స్థానిక అంబేద్కర్ కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళు లర్పించారు. అనంతరం స్థానిక బస్టాండ్ కార్నర్ వరకు రోడ్ షో ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మీ సోనియా గాంధీకి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని అలాగే పరకాలను మరింత వ్యాపార విద్య వైద్య రంగాల్లో ఉపాధి పరిశ్రమల రంగాల్లో అన్ని రంగాల్లో ముందుస్తానన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కొయ్యడ శ్రీనివాస్ దేవేందర్ రెడ్డి కొలుగూరి రాజేశ్వరరావు రామచందర్ రామ్మూర్తి అ అజీస్ ఖాన్ అలీ సుమన్ రూపచందర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

### దళితులను మోసం చేసిన బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్పాలి

ఆత్మకూర్:

తెలంగాణకు దళితున్నె ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి,దళిత బంధు ఇస్తామని ఇవ్వకుండా దళితులను మోసం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి, చల్లా ధర్మారెడ్డికి పార్టీలకు అతీతంగా దళితులందరూ గుణపాఠం చెప్పాలని పరకాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన వంద మంది దళితులు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ,జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే ఆరు గ్యారంటీలు అందించి ప్రతి కుటుంబాన్ని అభివద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### కాంగ్రెస్ లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు సముచిత స్థానం

### కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నడికుడ:

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని పరకాల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. నడికూడ మండలం కాంగ్రెస్ లో చేరికల పరంపర కొనసాగుతుంది. ఈ మేరకు నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ ఆ గ్రామానికి చెందిన మాల సంఘం నాయకుల 37 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరి మద్దతు తెలిపారు. అలాగే పులిగిల్ల గ్రామానికి చెందిన ఉద్యమ కారులు బేతు రవి, నల్ల రఘపతి రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ బిసి అధ్యక్షులు మోకిడి సుమన్, గ్రామ రైతు సమన్వయ కన్వీనర్ నల్ల బుచ్చిరెడ్డి లకు పార్టీ కండువా కప్పి వారిని సాధారంగా కాంగ్రెస్ పార్టీ లోకి పరకాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో టీ.పీసీసీ ఉపాధ్య క్షులు దొమ్మటి సాంబయ్య, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, కంఠాత్మకూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు బైరపాక భద్రయ్య, ప్రధాన కార్యదర్శి రాయిడి రాజు, ఉపాధ్యక్షుడు పరమండ్ల మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం మహేందర్, కోశాధికారి బొమ్మకంటి విజేందర్, పులిగిల్ల గ్రామ కమిటీ అధ్యక్షులు బళ్ళు రమేష్, మండల నాయ కులు బచ్చటి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాద బలమే కాంగ్రేస్ విజయం: ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు





నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజల ఆశీర్వాద బలమే కాంగ్రేస్ పార్టీ విజయమని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని సీతంపేట, గంటూర్‌పల్లి, పెంబర్తి, ముచ్చర్లలో కాంగ్రేస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ఆయా గ్రామాలలో కాంగ్రేస్ పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. ప్రచారానికి వచ్చిన కేఆర్.నాగరాజుకు గజమాల వేసి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేఆర్.నాగరాజు ఇంటింటా ప్రచారం చేస్తూ ఏ స్వార్థం లేకుండా నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రేస్ అధినేత్రి సోనియా గాంధీని ప్రజలు ఆశీర్వదించి కాంగ్రేస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ స్కీములను ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని దోపిడి చేస్తున్న పాలకులను గద్దె దించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు కాకుండా చూడాలన్నారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోపిడి చేసి చివరకు ప్రాజెక్టులు ప్రజలకు వినియోగపడకుండా నాసిరకంతో సొమ్ము చేసుకోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రేస్ అధికారంలోకి వచ్చిన వెంటనే దోపిడిపాలకులు మెక్కిన సొమ్మును వడ్డీతో సహా కక్కించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ బారీ మెజారిటీతో గెఇపించి రాష్ట్రాన్ని, భవిష్యత్తు తరాలను కాపాడాలని అభ్యర్థించారు. ఈ గెలుపు స్వర్గీయ తోకల దేవేందర్ రెడ్డికి అంకితమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అధికార పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికల అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ ప్రచారంలో ముఖ్య నాయకులు ఏఐసీసీ అబ్జర్వర్ దల్మి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శోభక్క, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ-వరదరాజేశ్వర్ రావు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, సీనియర్ నాయకులు ఇనగల వెంకట్రమణారెడ్డి, డాక్టర్ పులి అనిల్ కుమార్, దొమ్మటి సాంబయ్య, పరంజ్యోతి, టీపీసీసీ స్పోక్ పర్సన్ డాక్టర్ రియాజ్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు, ప్రస్తుత సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, నాయకులు, యువకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### వెంకన్న దేవాలయంలో కేఆర్.నాగరాజు ప్రత్యేక పూజలు

వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు హసన్‌పర్తి మండలంలో ఆదివారం ఇంటింటి ప్రచాప్రచార కార్యమ్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మొట్టమొదలు ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అలివేలు మంగమ్మ పద్మావతి సమేత శ్రీనివాసుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజుకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారులు వెంకన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కేఆర్.నాగరాజు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే వెంకన్నకు మొక్కులు చెల్లించుకొని ప్రచార రథాన్ని ప్రారంభించానని వెంకన్న ఆశీర్వాదంతో నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యదిక మెజారిటీతో గెలిపించి నిరుపేదలకు సేవలు అందించే అదృష్టాన్ని కలిగించాలని వేడుకున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వెంకన్న దయవల్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రేస్ గాలి వీస్తుందని కాంగ్రేస్ పార్టీ శ్రేణులు ప్రజల మద్యలో ఉంటూ వారికి సేవలు చేస్తూ పార్టీ గెలుపులో సైనికుల్లా పనిచేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గ ప్రజల ఆశ్వర్వాద బలమే కాంగ్రేస్ పార్టీ గెలుపుకు పునాది అన్నారు. ఈ కార్యక్రమంఒ కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, పెంబర్తి, మడిపల్లి సర్పంచ్‌లు జోరుక పూల, సుమలత విజయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మాజీ అధ్యక్షుడు ఆరెల్లి వెంకటస్వామి, కార్పోరేటర్ కాంటెస్ట్ అభ్యర్థి నన్నెంశెట్టి స్వామి, మాజీ ఉపసర్పంచ్‌లు బండ చంటిరెడ్డి, బల్సుకూరి శ్రీనివాస్, తోకల లక్ష్మారెడ్డి, దూడల ప్రకాష్, వింజమూర్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మధిర సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా మండల వాసి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-గార్ల

అసెంబ్లీ ఎన్నికలలో ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా గార్ల పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన పాలడుగు భాస్కర్‌ను అ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. నిరుపేద వ్యవసాయ దళిత కుటుంబంలో జన్మించిన పాలడుగు భాస్కర్ డిగ్రీలో ఎస్ఎఫ్ఐలో పని చేస్తూ వామపక్ష భావాలను అలవర్చుకున్నారు.గార్ల మండలంలో ప్రజాశక్తి దినపత్రిక విలేకరిగా పనిచేస్తూ సీపీఎం, సిఐటియులలో చురుకైన పాత్ర పోషించారు. క్రమశిక్షణ గల కార్యకర్తగా 1999లో పిఎస్ఎస్ చైర్మన్‌గా, ఖమ్మం జిల్లా కెవిపిఎస్ వ్యవస్థాపక కార్యదర్శిగా, సిఐటియు జిల్లా నాయకులుగా పని చేశారు. ఉద్యమ నిర్మాణంలో భాగంగా హైదరాబాదుకు వెళ్ళి 2003లో సిఐటియు రాష్ట్ర కార్యదర్శిగా, సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ప్రధాన బాధ్యులుగా పని చేశారు. 2007 సిఐటియు అఖిల భారత కౌన్సిల్ సభ్యులుగా,2016లో ఆలిండియా వర్కింగ్ కమిటీ సభ్యునిగా,2022లో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భాద్యతలు నిర్వర్తిస్తునే బెంగుళూరులో 2023లో జరిగిన జాతీయ మహాసభలలో సిఐటియు జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. భాస్కర్‌ను మధిర నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఇనుగుర్తిలో పోలీస్ బలగాలతో కవాతు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలో కేసముద్రం పోలిసుల ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ సిఐ రమేశ్ నాయక్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సమీపిస్తున్నందున ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుతంగా ప్రజలు ఎన్నికలలో పాల్గొనాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్సై కోగిల తిరుపతి, సెంట్రల్ ఫోర్స్ పాల్గొన్నారు.

## విజ్ఞాన విహారయాత్రతో విద్యార్థికి మేలు

నవతెలంగాణ-కొత్తగూడ



విద్యార్థి దశలో విజ్ఞాన విహారయాత్ర వలన విద్యార్థికి మేలు జరుగుతుందని ఎంపీపీఎస్ దొరవారి వేంపల్లి ప్రధానోపాధ్యాయులు సువర్ణపాక కృష్ణ అన్నారు. విజ్ఞాన విహారయాత్రలో భాగంగా ఆదివారం విద్యార్థులు లక్నవరం, రామప్ప పర్యాటక కేంద్రాలను సందర్శించారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, లక్నవరం చెరువు చరిత్రలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విషయ జ్ఞానం లభిస్తే విజ్ఞాన విహారయాత్ర వలన విజ్ఞానంతో పాటు లోక అనుభవం కలుగుతుందన్నారు. విహారయాత్ర మనసుకు మంచి బలం అయితే విద్యార్థి దశలో విజ్ఞాన విహారయాత్ర మేదస్సును పెంచేదిగా ఉంటుందన్నారు.

## ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలి : టిపిటిఎఫ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆర్థిక శాఖ ఈ-కుబేర్‌లో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ జనగామ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం స్థానిక ఉమాపతి భవన్‌లో జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.శ్రీనివాస్ మాట్లాడుతూ సంపన్న రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణలో ఉద్యోగ, ఉపాధ్యాయుల స్థితి దయనీయంగా మారిందన్నారు. పిల్లల చదువులు, ఇళ్ళ నిర్మాణం, వైద్య చికిత్స అవసరాల కోఎసం జిపిఎఫ్‌లో, టిఎస్ జిఎల్ఐలో ఉద్యోగి దాచుకున్న తన డబ్బులను తాను తీసుకోవడానికి కూడా ఆరు నుండి పద్దెనిమిది నెలల సమయం పడుతుందని ఆవేదన చెందారు. ఆర్థిక అవసరాల కోసం సెలవులు సరెండర్ చేసి నగదు మార్చుకునే బిల్లులు మంజూరు కోసం సంవత్సరం పొడువునా ఎదురు చూసే దుస్థితిని తొలగించాలని డిమాండ్ చేశారు. వైద్య ఖర్చుల చెల్లింపులు ఉద్యోగి పదవి విరమణ తరువాత చెల్లించాల్సిన బిల్లుల్లోను తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. గతంలో ఈ రకమైన బిల్లులు వారం రోజుల్లో చెల్లించేవారని చెప్పారు. బిల్లుల చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యానికి స్వస్థి పలుకాలని, ప్రస్తుతం ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్ని ఈ నెలాఖరులోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ కొరకు మాత్రమే కాకుండా సకాలంలో జీతాలు చెల్లింపు కొరకు, పిఆర్సీ బకాయిలు, డిఎ బకాయిలు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల కొరకు నెలల తరబడి పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.రాజు, రాష్ట్ర కౌన్సిలర్ కుర్రెముల యాదగిరి గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కొమురెల్లి, వజ్రయ్య, ఎం.శ్రీనివాస్, ఎం.డి.అంకుషావలి,, సి హెచ్. సత్యనారాయణరెడ్డి, శ్రీహరి, బానోతు వెంకన్న, గజేందర్, రాజారెడ్డి, వరప్రసాద్, వసంత, ఎం.కవిత, మారుతి ప్రసాద్, గణేష్, లక్ష్మణ, రాజయ్య పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు హెల్మెట్ల ప్రధానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కేసరిపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి జితేందర్ రెడ్డి ఆదివారం జర్నలిస్టులకు హెల్మెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగ్గా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఉదయంం లేవగానే ఎక్కడ నుండి ఏ సమాచారం వచ్చినా పరుగులు తీయాల్సి ఉంటుందని వారి క్షేమం కొరకు హెల్మెట్లను ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## దళిత హక్కుల కోసం సంతకాల సేకరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

దళిత హక్కుల సాధన కోసం సంతకాల సేకరణ నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి తెలిపారు. ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రం గుమ్మునూర్ దళితవాడ ప్రాంతంలో దళితుల హక్కుల కోసం సామాజిక సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా కోటి మందితో సంతకాలు సేకరించే కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో మొదటి సంతకం దళిత ఉద్యమ నేత సూర్జపు సోమయ్య మొదటి సంతకం చేశారు. సోమయ్య మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అట్టడుగు వర్గాలుగా ఉన్న దళితులు గిరిజనులు మహిళలు ఇతర పేదలపై జరుగుతున్న దాడులను హత్యలను అత్యాచారాలను అరికట్టాలని కోరారు. రాజ్యాంగ హక్కులు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి అందించడానికి జరిగే సంతకాల సేకరణను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి. రాజ్యాంగ హక్కుల పైన దాడిని తీవ్రతరం చేసిందన్నారు. రాజ్యాంగానికి గుండెకాయ లాంటి ప్రజాస్వామ్యం. సౌమ్యవాదం అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుండి తొలగించారన్నారు. రిజర్వేషన్లు. సామాజిక న్యాయానికి బిజెపి తూట్లు పొడుస్తుందన్నారు. భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందన్నారు. జనాభా తమాషా ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చు పెట్టే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందన్నారు. విస్తారంగా ఉపాధిని కల్పిస్తున్న ప్రైవేట్ రంగంలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అమలు చేయడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదు. ప్రవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల అడ్మిషన్లలో విద్యా హక్కు చట్టం ప్రకారం. రిజర్వేషన్లు అమలు చేయడం లేదు. ప్రవేట్ విద్యాసంస్థలు ఆసుపత్రులలో విచ్చలవిడిగా వసూలు చేస్తున్న ఫీజులు నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు ఫలితంగా పేదలు నాణ్యమైన విద్య వైద్యానికి దూరం అవుతున్నారు. వీటిని సాధించేందుకు డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్రమహేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు చీపిరి యాకయ్య, మందుల మహేందర్, మచ్చ వెంకటేశ్వర్లు,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు, ఐద్వా సంఘం మహిళా నాయకురాలు సుర్జపు సావిత్ర, బేతమల్ల విజయలక్ష్మి, శ్రావణి, నూనె శ్రీనివాస్, ఎనమల కిరణ్, వీరన్న పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లు పెంచాలి

నవతెలంగాణ-బయ్యారం

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లు పెంచాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్, బయ్యారం ఏరియా కమిటీ కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని అల్లిగూడెంలో తేజవాత్ శోభన్, రాము, రాజు అధ్యక్షతన ఆదివారం హమాలీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా హమాలీ కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం అందుతున్నప్పటికీ నిత్యవసర సరుకుల ధరలు గ్యాస్, పెట్రోల్, డీజిల్ పెరగటం వల్ల ఆహార రవాణా చార్జీలు పెరిగినాయని, అనే పేరుతో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటాయని, సామాన్య ప్రజలపై భారం పడి కుటుంబాలు గడవడం గగనంగా మారిందని, ప్రభుత్వ హామీలలో భాగంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో ఉపాధి లేఖ తమ కుటుంబాలు గడవక సీజనల్‌గా నడిచేటువంటి హమాలీ పనులకు వెళ్లినప్పటికీ అక్కడ సరైనటువంటి కూలి గిట్టక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. ఈ ప్రాంతంలో పనిచేసే హమాలీ కూలీ కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన ఒప్పందం చేసుకోవాల్సి ఉన్నందున తిరిగి వేతన ఒప్పందం ఈ జనరల్ బాడీ ద్వారా డిమాండ్ నోటీస్ అందజేసి వేతనాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాంత వ్యాపార వర్గాలకు తమ డిమాండ్లతో కూడిన నోటీసు ఇవ్వాలని చెప్పి సమావేశం తీర్మానించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణ



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బరిగల నారాయణ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఒకేషనల్ సెక్రటరీ రవిందర్,అసోసియేట్ ప్రెసిడెంట్ జి. రవి, వైస్ ప్రెసిడెంట్ ఏం. కరుణాకర్, జాయింట్ సెక్రెటరీ కటారపు తిరుపతిరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ప్రాథమిక సభ్యుని మనోభావాలకు అనుగుణంగా సంఘం పని చేస్తుందన్నారు.తన ఎన్నికకు సహకరించిన అధ్యాపక మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికికృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భూక్యా రాజు, రవీందర్, నరసయ్య, శివరామకృష్ణ, సునీత, సురేష్, అనిత, అరుణ వెంకయ్య, రవి, చెంచు రాజు, కొమ్మలు, రమేష్, ఐలయ్య, ప్రభాకర్, కుమారస్వామి పాల్గొన్నారు.

## ఆదివాసి ఉద్యమ కెరటం కొమరం భీమ్

నవతెలంగాణ-కొత్తగూడ

ఆదివాసుల అభివృద్ధి కోసం విల్లు చేతపట్టి ఉద్యమించిన ఉద్యమ కెరటం కొమరం భీమ్ అని ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వాసం వీరస్వామి అన్నారు. ఆదివాసి యోధుడు కొమరం భీం 83వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొమురం బీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు సుంచ సారయ్య, వట్టం సాయిలు, ప్రొఫెసర్ ఈసం సారయ్య, పెనుక ప్రభాకర్, శివ కృష్ణ, పూణేమ్ రామచందర్, శ్రీరాములు, సమ్మయ్య, నరసయ్య, లక్ష్మీనారాయణ, గుమ్మడి లక్ష్మయ్య, పెనుక లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు : మాజీ ఎంపీ

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చి విద్యా ఉద్యోగ రంగాలలో అభ్యున్నతికి కృషిచేసిన కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని వాస్తవంగా గిరిజనులకు బిజెపి పూర్తి వ్యతిరేకమని ఆ పార్టీని తెలంగాణ వ్యాప్తంగా ఓడించాలని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ గిరిజనులకు పిలుపు నిచ్చారు. ఆదివారం మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డితో పాటు అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలలో మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా నూకల నరేష్ రెడ్డి అజ్మీర సీతారాం నాయక్‌ను నియమించినట్లు వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఆరు శాతం రిజర్వేషన్ ఉండగా 10 శాతం రిజర్వేషన్లు పెంచుకున్నామన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బిజెపి పార్టీ చేసిందేమీ లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మైదాన ప్రాంతా గిరిజనులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో బిజెపి పార్టీ తమ అభ్యర్థులను పెట్టి ఓడించాలని చూస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల అభ్యున్నతికి సంక్షేమానికి వారి హక్కుల సాధన కోసం మరిన్ని సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, కౌన్సిలర్లు మారినేని వెంకన్న, మారినేని రఘు, గద్దె రవి, పిట్టల గోపాల్ పాల్గొన్నారు.

## గులాబీల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గెలుపును కాంక్షిస్తూ మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 19వ వార్డులో ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పాల్వాయ్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, ఎమ్మెల్యే కుమార్తె తేజస్వి, యాళ్ళ మురళీధర్ రెడ్డి, మార్నేని రఘు, చిదిరాల శరత్, కర్పూరపు గోపీ, డౌలగర్ శంకర్, దాసరి రావిష్, ఎడ్ల శ్రీనివాస్, సోమ సుమతీ, జయశ్రీ, అంబాల శివకుమార్, ప్రభాకర్, జగన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ
సోమవారం | నవంబర్ 6, 2023 | www.navatelangana.com

## ప్రచార వాహనాలతో బచ్చన్నపేట చౌరస్తా దిగ్బంధం



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

రోజు రోజుకు పార్టీల ప్రచారం జోరందుకుంటుంది. ఆదివారం మండల కేంద్రంలో సంత ఉండడంతో భారీ వాహనాలతో మూడు పార్టీలకు చెందిన కళాకారులు బచ్చన్నపేట చౌరస్తాలో ధూంధాం కార్యక్రమాలు నిర్వహించారు. అసలే నేషనల్ హైవే చౌరస్తా మూడు పార్టీలకు చెందిన భారీ వాహనాలు నిలవడంతో గ్రామాల ప్రజలు ఒకంతగా ఇబ్బంది పడ్డారు. అభ్యర్థుల వాహనాలు చౌరస్తాలో మూడు దిక్కుల మూడు వాహనాలు నిలవడంతో వీటికి తోడు టాటా ఏస్ వాహనాలు కూడా తోడవడంతో ఇటు రహదారి గుండా వివిధ ప్రాంతాలకు వెళ్లే వాహనాలు, అలాగే గ్రామాల నుండి సంతకు వచ్చే వినియోగదారులు, వర్తకులు ఇబ్బందులకు గురయ్యారు.

## గిర్నిగడ్డలో మహిళా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

పట్టణంలోని గిర్నిగడ్డ ప్రాంతంలో ఆదివారం కాంగ్రెస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు కోసం ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ప్రతాప్‌రెడ్డి కోడలు కొమ్మూరి దివ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, సిద్దెంకి సర్పంచ్ సుంకరి నిర్మల, జనగామ మండల పార్టీ అధ్యక్షురాలు కాముని జయ, సక్కుబాయి, సుజాత, మునిబేగం, భువనగిరి మహిళా కాంగ్రెస్ పర్యవేక్షకురాలు శాంతా ఫిలిం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

మండల కేంద్రానికి చెందిన మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ బోడకుంటి వెంకటేశ్వర్ల జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, మంచాల వెంకటయ్య, ఉపాధ్యక్షులు దాచేపల్లి మల్లేశం, పరపతి సంఘం అధ్యక్షులు లెంకల కరుణాకర్ ,జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథం, జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి సందేల బాల సిద్ధులు, సంఘ సభ్యులు మంచాల హరినాథం, సందెల శ్రీధర్, సుబ్బురు కిషన్ కానుగంటి మల్లేశం, మల్యాల అనిల్ కుమార్, కంటెం కనకయ్య, కంటెం శ్రీను, సంతోష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**నవతెలంగాణ-కొడకండ్ల**

మండల కేంద్రంతో పాటు మండలంలోని రామవరం ఎస్సీ మాల సామాజిక కుటుంబానికి చెందిన 15 కుటుంబాలు ఏడు నూతల గ్రామాల్లో బీసీ కుటుంబాలు గ్రామంలోని మరి కొంతమంది టిఆర్ఎస్ పార్టీ నుండి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, రామవరం గ్రామం ఏడునూతుల గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకన్నతోపాటు ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**నవతెలంగాణ-జఫర్‌గడ్**

మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ పోరాట ఫలితంగా ఏర్పాటైన గుడిసెలలో ఉంటున్న ఆకోజు రజిత భర్త ఆకోజ్ లక్ష్మణాచారి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి ఆదివారం సీపీఎం పార్టీ అనుబంధ గుడిసె వాసులు అందరూ కలిసి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం మృతుని భార్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్, గుడిసెల కమిటీ కార్యదర్శి తాటికాయల రేణుక, గుడిసెవాసులు కోమల, శోభ, కుక్కల ఎల్లయ్య, శ్రీను, కాట బిక్షపతి, తది తరులు పాల్గొన్నారు.

## కుందారంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

మండలం కుందారం గ్రామంలో ఆదివారం 269 బూత్ నెంబరులో బిఆర్ఎస్ స్టేషన్‌గన్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం చేస్తూ మేనిఫెస్టో గురించి వివరించారు. ఇందులో భాగంగా 269 బూత్ కన్వీనర్ గంగసాని రంజిత్ రెడ్డి, పిఎస్‌సిఎస్‌సి డైరెక్టర్ పాలమాకుల నరసయ్య, మాజీ సర్పంచులు కొత్తపెల్లి నరసింహులు, గంగాపురం నరసింహులు, సజన యాదగిరి, అంతగల్ల బిక్షపతి, పాలమాకుల యాకన్న, గడ్డం యాదగిరి, గడ్డం పరశురాములు, అంతగల రాజు, గుగ్గిల నాగరాజు, పాలమాకుల యాదగిరి, మంద జయరాములు, మారబోయిన నరేష, బొమ్మల భాస్కర్, కొంగరి భాస్కర్, కొంగరి యాదగిరి, దానబోయిన కుమార్, సజ్జన సతీష్, మహమ్మద్ అస్ట్రం పాషా, కోమరాజు సంపత్, భాస్కర్, పాలమాకుల రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల నరసింహులు ఆశయాలు గొప్పవి : పొన్నాల లక్ష్మయ్య





**నవతెలంగాణ-జనగామ**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తెల్ల నర్సింహులు ఆశయాలు గొప్పవని టీపీసీసీ మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు నల్ల నర్సింహులు 30 సంస్మరణ సందర్భంగా ఆదివారం జనగామ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నల్ల నరసింహులు సంస్కరణ సభలో పొన్నాల లక్ష్మయ్య పాల్గొని మాట్లాడారు. జనగామ ప్రాంతం అంతా పోరాటాల గడ్డ అని, ఇక్కడి ప్రజలకు చైతన్యం ఎక్కువ అని ప్రశ్నించేతత్వం మరీ ఎక్కువగా ఉంటుందన్నారు. నరసింహులు స్ఫూర్తితో మనందరం ముందుకు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, ఎండి మాజీద్, వీరస్వామి, జిట్ట రాంబాబు, శ్రీనివాస్, చౌడ మహేష్, చింతల మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**జనగామ కలెక్టరేట్ :** నల్ల నర్సింహులు వర్ధంతి సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ నల్ల నర్సింహులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేముల బాలరాజు, దోర్నాల వెంకటేశ్వర్లు, చింతకింది మల్లేశ్, పిట్టల సతీష్, దోర్నాల కుమార్, ఎల్లయ్య, కోడం శ్రీనివాస్, బిర్రు సత్యనారాయణ, కందుల సురేందర్ పాల్గొన్నారు.



## మంత్రి ఎర్రబెల్లిని అధిక మెజార్టీతో గెలిపించాలి : ఉషా దయాకర్ రావు

**నవతెలంగాణ-పాలకుర్తి**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ప్రజలు అధికమెజార్టీతో గెలిపించాలని ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని తొర్రూరుతో పాటు పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు మంత్రి ఎర్రబెల్లికి అండగా నిలవాలని ప్రజలను కోరారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి,బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైస్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ముసుకు రాంబాబు,వీరమనేని సోమేశ్వర రావు, డాక్టర్ మేడారపు సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

మండలం జీడికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కె.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, కడియం శ్రీహరి సమక్షంలో 50మంది బిఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల అభివృద్ధి

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

బలహీనవర్గాల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కళ్లెంగ్రామంలో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపు లక్ష్యంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ సీనియర్ ఏలమూర్తి, దీలిప్ రెడ్డి, అనిల్, సంపత్, నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ఆంగ్ల బోధనపై తరగతులు



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

రాష్ట్ర పరిశోధన విద్యాసంస్థ వారి సహకారంతో విల్ టు కెన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్లైన్ శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఒక రోజు ఫిజికల్ క్లాస్ ఆదివారం స్థానిక దుర్గమ్మ కుంటలోని ఎస్ఎస్ఎన్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 300 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము, మండల విద్యాశాఖ అధికారి భగవాన్, మండల నోడల్ ఆఫీసర్ రాజేందర్, పీజీహెచ్ఎంలు నామాల సత్యనారాయణ, సంపత్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధగా తరగతులకు హాజరు కావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విల్‌టుకెన్ సంస్థ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు తెలంగాణలో 18 జిల్లాల ఉపాధ్యాయులకు ఈ తరగతులను పూర్తి చేశామని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మిగతా జిల్లాల్లో కూడా ఈ తరగతులు త్వరలోనే చేపడతామని, అలాగే ఎస్సీఈఆర్టీ సహకారంతో మొత్తం తెలంగాణలో మిగతా జిల్లాలకు కూడా క్లాసెస్ త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. గవర్నమెంట్ స్కూల్లో చదివే ప్రతీ విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్లుగా ఇంగ్లీష్ మాట్లాడేటట్లు చేయటమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని అన్నారు.ఈఅవకాశం ఇచ్చిన ఎస్సీఈఆర్టీ డైరెక్టర్, సహకారాన్ని అందించిన జనగామ డిఇఓ డీఈఓకు, ఎంఈఓకు రామేశ్వర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## అవాస్తవ ప్రకటనలు ఖండిస్తున్నాం : సీపీఎం



**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**

బీఆర్ఎస్ నాయకుల అవాస్తవ ప్రకటనలు ఖండిస్తున్నాం సిపిఎం మండల కార్యదర్శి మునిగేల రమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ, ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి 120 మంది చేరినారనే వార్తలు అవాస్తవమన్నారు. ప్రలోభాలకు గురిచేసి కండువాలు కప్పేయడం సరైన పద్ధతి కాదన్నారు. కొద్దిమంది చిల్లర నాయకులు ఈ ఎన్నికలలో పబ్బం గడపటంకై కడియం శ్రీహరి మెప్పుకోసం ఇదివరకే ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలను తీసుకెళ్లి కండువాలు కప్పినట్లు ఉందన్నారు.ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఎర్రజెండా పట్టుకుని శ్రమించే నాయకులు కార్యకర్తలు తమ పార్టీలోనే కొనసాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, శాఖ కార్యదర్శులు వంగపడ్ల సోమయ్య, పొగాకు యాదగిరి, పోలాసు కిష్టయ్య, పిట్టల శ్రీనివాస్, డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి నీరటి సంపత్ పాల్గొన్నారు.

## పాలనాదీశునికి కనబడని వడ్ల కుప్పలు..?



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

మండలంలోని గోపాల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ తనిఖీల్లో భాగంగా వచ్చిన పాలనాధీశుడు కలెక్టర్ శివలింగయ్య అక్కడి నుండి పోచన్నపేటలోని పోలింగ్ స్టేషన్ తనిఖీ గురించి వెళుతుండగా మధ్యలో లిమ్రా గార్డెన్ వద్ద ఉన్న రోడ్డులో సగానికి పైగా వడ్లు ఆరాపోయడంతో పాలనాధీశుడి వాహనం సైతం పక్కకు రోడ్డు దిగి మరి వెళ్ళినప్పటికిని అక్కడ పోసిన వడ్లకుప్పలను పట్టించుకోకపోవడంతో వాహనదారులు ఆశ్చర్యపడ్డారు. పాలనాదీశునికి రోడ్లపై పోసిన కుప్పలు కనిపించకుండా పోయాయా..? అని వాహనదారులు అంటున్నారు. ఇక్కడ యాక్సిడెంట్లు జరిగితే కానీ పాలనాధీశుడు చర్యలు తీసుకోడా అన్నట్లుగా అనుకున్నారు. గతంలో ఈ మండలంలో పలుగ్రామాల్లో వడ్ల కుప్పలు కనబడక ద్విచక్ర వాహనాలపై నుండి పడి తీవ్ర గాయాలైన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా రోడ్లపై వడ్ల కుప్పలు వడ్లు ఆరబోయడం చేయకుండా ఉండడానికి అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

### అధికారులు చర్యలు తీసుకోవాలి : బెల్లంకొండ వెంకటేష్



ఇప్పటికైనా అధికారులు రోడ్లపై వారి కుప్పలు గాని, వడ్లు గాని ఆరబోయడం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ కోరుతున్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు: కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

నేడు(సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ఎన్నికల సంఘం సమావేశం, సిబ్బం ది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ కోరారు.

## నేడు బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం రద్దు: కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్

నేడు(సోమవారం) జీ.డబ్ల్యూ.ఎం సీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యూఎం సీ కార్యాలయానికి రాకూడదని ఆయన కోరారు.

## కాంగ్రెస్ బంజారా విజయభేరీ పాటల ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎన్నికల ప్రచార బంజారా పాటలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లంబాడ తండాలకు బంజారా సేవాలాల్ రిజర్వేషన్ కల్పించి ఎన్నో సంక్షేమ పథకాలను గిరిజన తండాలకు అందించిన ఘనత ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దక్కిందన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లోబంజారా సోదరులు అందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఏకం కావాలనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, రావూరు మాజీ సర్పంచ్ హేమ్లా నాయక్, మండల నాయకులు రతన్ రావు, సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, ధరావత్ యఖ్యా నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బందెల వెంకన్న, ఎస్టీ సెల్ మండల నాయకులు గూగులోతు కిషన్ నాయక్, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, సోమారం ఎంపీటీసీ లావుడియా సరోజన, రోల్లకల్ మాజీ సర్పంచ్ బీలు నాయక్, రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు రవి, దౌలత్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న, మండల బీసీ సెల్ నాయకులు కంటెం సుధాకర్, బూత్ కన్వీనర్ పోకల శంకర్, సీనియర్ నాయకులు సునీల్ రావు, సురేందర్ రావు, ఎస్సీ సెల్ మండల నాయకులు బొట్ల కనకరాజు, వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మరియాపురంలో సోలార్ నెట్ మీటర్లు...



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఆదర్శ గ్రామం మరియాపురం అన్ని రంగాల్లో రాష్ట్రలోని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది,సర్పంచ్ అల్లం బాలిరెడ్డి మాట్లాడుతూ 16 సోలార్ నెట్ మీటర్లు అమర్చడం జరిగిందని అన్నారు, సోలార్ నెట్ మీటర్లు ఏర్పాటులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమ స్థానంలో రాష్ట్రంలో 10 గ్రామాల్లో ఒకటిగా ఉందని అర్.డి.సి.ఓ డిఎం మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారని అన్నారు,గ్రామ అభివద్ధిలో సహకరించిన గ్రామస్తులకు కతజ్ఞతలు తెలిపారు.

## ధర్మ సమాజ్ పార్టీ మేనిఫెస్టో కరపత్రం విడుదల

నవతెలంగాణ-వర్ధన్నపేట

ధర్మ సమాజ పార్టీ మేనిఫెస్టోను వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి రొట్టె మురళి ఆదివారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ పట్టణంలో ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు 2023 అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనఆవిష్కరించామన్నారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం డి.ఎస్.పి నాయకులు బర్ల నగేష్ ,బరిగెల బాబు, దామెర అరుణ్, నస్కూరి రాజేందర్, కొత్తూరు కుమారస్వామి, కొత్తూరు జయపాల్, ఐలపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలి..

నవతెలంగాణ-కాజీపేట



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాన్ని ప్రతి గడపగడపకు అందిస్తున్న దాస్యం వినయ్ భాస్కర్ ని బిఆర్ఎస్ పార్టీని ఆదరించి గెలిపించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి దాస్యం రేవతి భాస్కర్ అన్నారు. కాజీపేట 47వ డివిజన్ పరిధిలోని బాపూజీ నగర్ 150, 151, 152 బూతులలో దాస్యం రేవతి భాస్కర్ ఆదివారం ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని ఎంతో అభివద్ధి చేస్తూ, కెసిఆర్ నాయకత్వంలో కేటీఆర్ మార్గదర్శకంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని, ప్రజల కష్టసుఖాల్లో తోడునీడిగా అండగా ఉంటున్న దాస్యం వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, డివిజన్ ఇంచార్జ్ దశరథం, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజ్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, మార్యాల కష్ణ, సిరిమల దశరథ, తొండమల్ల వేణు, గబ్బెట శ్రీను, కోండ్ర శంకర్, కొత్త రవి, పసునూరి మనోహర్ నయీమ్ జుబేర్, మైలారం శంకర్ , బొట్టు రాజు, పోతుల సాంబయ్య భద్రయ్య, రాబర్ట్ సెల్వ, పూర్ణిమ శ్రీకాంత్, కార్తీక్, రాజ్ కుమార్, పప్పుల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సంగెం

మండలంలోని నర్సానగర్ గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పార్టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడుగా జాటోత్ కోటినాయక్, ప్రధాన కార్యదర్శిగా ఓదెల సురేష్,ఉపాధ్యక్షునిగా పెద్దపల్లి రాజ్ కుమార్, కోశాధికారిగా జాటోత్ వీరమోహన్, సభ్యులుగా బెజ్జాల వెం కటేశ్వర్లు, పెద్దపల్లి రవీందర్, ఓదెల రాజమౌళి,ఓదెల అశోక్,భీమా నాయక్ తదిత రులు ఉన్నారు. ఈకార్యక్రమంలో గుమ్మడి హరిబాబు,అచ్చ నాగరాజు, చెవ్వ మొగిలి, గుగులోతు లక్ష్మణ్ నాయక్,రమేష్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు సంధ్యఅప్పాల కవిత, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభకు తరలిన ఎరుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో జరిగే ఎరుకల ఆత్మగౌరవ సభకు ఆదివారం వరంగల్ నుండి ఎరుకలు తరలివెళ్లారు. సభకు తరలివెల్లిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతిరి రాజశేఖర్ నాయకులు పల్లకొండ ప్రభాకర్, లొకిని సమ్మయ్య, మానుపాటి రమేష్, రంజిత్ కుమార్, దుగ్యాల రాము, పల్లకొండ యాదగిరి, ఓని రమేష్ తదితరులు ఉన్నారు.

## విశ్వరూప మహాసభ

## కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 11న హైదరాబాదులో నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాన్ని ఆదివారం 14వ డివిజన్ బాలాజీ నగర్ లో ఎంఎస్పి తూర్పు ఇంచార్జ్ ఈర్ల కుమార్ మాదిగ ఆవిష్కరించారు. ఈ సందంర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న విశ్వరూప మహాసభకు మాదిగలు, మాదిగ ఉప కులాలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్మ మధుకర్, స్థానిక నాయకులు సిలువేరు సుదర్శన్, సిలువేరు ప్రసాద్, సిలువేరు శ్రీనివాస్, శోభన్, అనిల్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చల్లాను

## గెలిపించుకుందాం

నవతెలంగాణ-నడికుడ

మండలంలోని చర్లపల్లి గ్రామంలో బిఆర్ ఎస్ యూత్ కమిటీ సమావేశం ను మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నడికూడ మండల బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు భీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల చరిత్రలో ఎవరు చేయని అభివృద్ధి చేసి ఎమ్మెల్యే చల్లా తనదైన ముద్ర వేసు కున్నారని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా చేసిన అభివద్ధిని యువత ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయించాలని కోరారు. ఈ సమావేశంలో పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్స్ పోచంపల్లి రఘుపతి, తిప్పర్తి ప్రశాంత్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సురాబు శ్రీకాంత్, సోషల్ మీడియా మండల కో- ఆర్డినేటర్ దోమ పవన్, బిఆర్ఎస్వి సీనియర్ నాయకులు గుడికందుల శివ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా నామినేషన్ వేసిన అభ్యర్థులు

## గుడిసె వాసులపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య

నవతెలంగాణ-హన్మకొండ



రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్ వేసిన అభ్యర్థులు గుడిసె వాసుల సమస్యలపై స్పష్టమైన వైఖరి ప్రకటించిన తర్వాతనే ప్రచారానికి రావాలని సిపిఎం నాయకులు ఎం చుక్కయ్య డిమాండ్ చేశారు. ఆదివారం హన్మకొండ సిపిఎం జిల్లా ఆఫీస్ రాంనగర్ లో న్యూ శాయంపేట కందుల బండ భూ పోరాట కమిటీ సమావేశం బచ్చు భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ గత పది నెలలుగా కందుల బండ ప్రాంతంలో నిలువ నీడ లేనటువంటి పేద ప్రజలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని వారికి సరైన సదుపాయాలు విద్యుత్తు, మంచినీరు లేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూమి లో గుడిసెలు వేసుకున్న గుడిస వాసులందరికీ పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి ఇవ్వాలని ఓట్ల కోసం వివిధ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు గుడిశవాసుల పట్ల తమ వైఖరి స్పష్టంగా తెలపాలని డిమాండ్ చేశారు. వారి వైఖరి ప్రకటించిన తర్వాతే ఓట్ల కోసం రావాలని లేని పక్షంలో ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులను గుడిశవాసులు నిలదీయాలని వారి నుండి స్పష్టమై నా హామీ లభించిన తర్వాతనే మనకు ఉపయోగపడే అభ్యర్థికి మాత్రమే మన ఓటును వినియోగించాలని వారి వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వాగ్దానాలు చేస్తున్నటువంటి ప్రభుత్వాలు ఎన్నికల తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నాయని కనీసం ఉపాధి అవకాశాలు కల్పించకుండా. మొక్కుబడి సంక్షేమ పథకాలతో ప్రజలను మభ్యపెడుతూ పేదలను మరింత పేదవారిగా తయారు చేస్తున్నాయి. మరిన్ని అమలు కానీ హామీలతో ఓట్ల కోసం మీ వద్దకు వచ్చే అభ్యర్థులను నిలదీసి మన అవసరాలు తీర్చే స్పష్టమైన హామీ ఇచ్చే అభ్యర్థికే మన ఓటు వేసి ఓటు విలువను. ఓటు యొక్క ప్రాధాన్యతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భూ పోరాట కమిటీ నాయకులు ఓరుగంటి సాంబయ్య, విమల, సుజాత, రజిత, ఉమా, లలిత, శిరీష పాల్గొన్నారు..

## జంగాకు జనం నీరాజనం..రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ..



నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికలు హాట్ టాపిక్ గా నిలుస్తున్నాయి. ప్రస్తుతం మారుతున్న రాజకీయ సమీకరణలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో రాజకీయం రోజురోజుకు వేడెక్కుతుంది. మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ ఆశించారు. అధిష్టానం టికెట్ కేటాయించకపోవడంతో ప్రజల మద్దతుతో ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని జంగా రాఘవరెడ్డి ప్రకటించడంతో రోజురోజుకు ఆయనకు ప్రజాదరణ పెరుగుతుంది. ఇటీవల కాలంలో రాఘవరెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ప్రజలు అధిక సంఖ్యలో తరలివస్తుండడంతో ఇతర పార్టీ నాయకుల గుండెల్లో గెలుపు కొరకు రైలు పరిగెడుతున్నాయి. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కాజీపేట ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన సమావేశానికి కాజీపేట ప్రాంత ప్రజలు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి రాఘవరెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ అభ్యర్థిని ఓడించడమే లక్ష్యంగా ఎన్నికలలో నిలబడతానని ప్రజలందరూ తననుఆశీర్వదించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ ప్రచార రథం పై కాంగ్రెస్ నాయకుల దాడి

నవతెలంగాణ-పరకాల

శాసనసభ ఎన్నికల రసవత్త పోరులో ఆదివారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ కార్నర్ వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేగోడు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతున్న తరుణంలో హుజురబాద్ రోడ్డు వైపు వెళ న్న టిఆర్ఎస్ ప్రచార వాహనాన్ని అడ్డుకొని ప్రచారంలో మాట్లాడుతున్న సమయంలో టిఆర్ఎస్ ప్రచార వాహనం రావడం ఏంటి అంటూ రాద్ధాంతంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వాహనాన్ని అడ్డుకొని ప్రచార వాహనానికి ఉన్న ఫ్లెక్సీలను చింపి వేయడంతో టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ నాయకుల మధ్య కాస్త రగడ ఉద్రిక్తం కావడంతో పోలీసులు చేరుకొని ఎలాంటి గొడవ లేకుండా వాహనాన్ని పంపేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేగురి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఉందా అని వాహనాన్ని మీరు ఏం చేయవద్దంటూ నాయకులపై ఎలాంటి దాడులు నిర్వహించొద్దని అంతా పోలీస్ వాళ్ళు చూస్తున్నారంటూ సమాధానం ఇచ్చే ప్రయత్నం చేయగా కాంగ్రెస్ నాయకులు వినతిగారు దీంతో ఎలాంటి గొడవ జరగకుండా ప్రశాంతంగా కాంగ్రెస్ స ప్రచార సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేరికలతో ఖాళీ చేయిస్తున్న కాళీ ప్రసాద్

నవతెలంగాణ-సంగెం

మండలంలోని వివిధ పార్టీల చెందిన వార్డు మెంబర్లు,మాజీ ఎంపీటీసీలు,సర్పంచులు జోరుగా బిజెపిలోకి చేరుతున్నారు.వివిధ పార్టీలను కాళీ ప్రసాదరావు ఖాళీ చేయడం ఖాయమని బిజెపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ఆశాలపల్లి గ్రామంలో...

మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి అధ్యక్షతన మాజీ యంపిటిసి దేశినేని యాదగిరిరావు,సోలసూరయ్య ఆధ్వర్యంలో 250 మందికి పైగా ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు, యువకులు భారతీయ జనతా పార్టీలోకి చేరారు.

### ఎల్గూర్ రంగంపేట్ గ్రామంలో...

వార్డ్ మెంబర్ బెజ్జంకి కొమ్మలు, ఉప సర్పంచ్ బోనాల కొమురయ్య ఆధ్వర్యంలో 40 కుటుంబాలకు పైగా గౌడ కులస్తుల సంఘ నాయకులు డా పగడాల కాళీ ప్రసాద్ రావు నాయకత్వాన్ని బలపరుస్తూ భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.ఆయన వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.

## బీఎల్ ఎఫ్ బలపరచిన ఎంసీపీఐయూ అభ్యర్థి

## గడ్డం నాగార్జునను గెలిపించండి

నవతెలంగాణ- హన్మకొండ




బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన సిపిఐయు అభ్యర్థి గడ్డం నాగార్జునను గెలిపించాలని ఎంసి పిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయాల అశోక్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ గడ్డం నాగార్జున ముదిరాజ్ కు బీఫామ్ అందించారు. వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గం నుంచి యంసిపిఐయు అభ్యర్థిగా పోటిలో ఉన్న అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గడ్డం నాగార్జున ముదిరాజ్ ను ప్రజలు ఆదరించాలని గెలిపించాలని కోరారు. హైదరాబాద్ ఓంకార్ భవన్ లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఓంకార్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని తరువాత అతిపెద్ద త్రినగరిగా ప్రసిద్ది గాంచిన వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాలు పూర్తిగా అభివృద్ధి కి ఆమడదూరంలో ఉన్నాయని కాకతీయ కళా వైభవం, పర్యాటక ప్రాంతంగా అభివద్ధి కి నోచుకోలేదు అని కాజీపేట రైల్వే జంక్షన్ రోజు రోజుకు నిర్వీర్యం అవుతుంటే, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు లో నిర్లక్ష్యం జరుగుతున్న ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పటించుకోవటంలో పూర్తిగా వైఫల్యం చెందారని పారిశ్రామిక అభివద్ధి లేక పోవటంతో నిరుద్యోగం ఈ ప్రాంతంలో స్వైర విహారం చేస్తున్నదని ఆరోపించారు. కాకతీయ యూనివర్సిటీ, నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నప్పటికీ వాటికి నిధులు అభివద్ధి కి తీసుకున్న చర్యలు శూన్యం అని వలస వచ్చి వేలాది మంది అసంఘటిత రంగంలో భవన నిర్మాణ రంగంలో, అడ్డా కూలీలు గా మారి దినం దినం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తీరు కిరాయి ఇండ్లలో ఉండి అద్దె చెల్లించలేక చాలిచాలని జీవితాలు గడుపుతున్న ప్రజల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు .ఈ ఎన్నికల్లో అన్ని స్థానాలకు భావసారూప్యం కలిగిన వామపక్ష బహుజన శక్తుల తో కలిసి పోటీ చేస్తున్నది.విద్యార్థి నాయకుడిగా విద్యా సమస్యలపై, నిరుద్యోగ సమస్యలపై, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలకు కూడు గూడు గుడ్డ కావాలని నిత్యం నిర్బంధాలను సైతం ఎదుర్కొని పోరాడుతున్న విద్యార్థి యువజన నాయకుడు గడ్డం నాగార్జున ముదిరాజ్ ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ప్రజలు గెలిపించాలని కోరారు .కార్యక్రమంలో పార్టీపొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి, నాళ్లగొప్పుల హరీష్ హాజరయ్యారు.

## విద్యారంగాన్ని విస్మరించిన కెసిఆర్ ను గద్దే దింపుదాం: ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, 1200 వందల మంది త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ దాని భోగాలు ఒక కుటుంబం మాత్రమే అనుభవిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో అనేకరకాల మౌలిక సదుపాయాలు లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని, కనీసం విద్యార్థులకు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ ఇచ్చిన పాపాన ఈ ప్రభుత్వం పోలేదని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులను కెసిఆర్ సర్కార్ నమ్మించినట్టేట ముంచిందని, విద్యారంగ సమస్యలు, ప్రజా సమస్యలు, కార్మిక సమస్యలు, గాలికి వదిలేసి కేవలం ప్రాజెక్టుల పేరుతో, లక్షల కోట్లు ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వం దుర్వినియేగం చేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి దేశ సంపదను మొత్తం ఎల్ఐసి, రైల్వే, ఎయిర్ ఇండియా లాంటి అనేక ప్రజా సంస్థలను అదానికి అప్పజెప్పి, దేశాన్ని కాజేస్తుందని ఇట్లాంటి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్ఎస్, బిజెపి లకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నిత్యం పేద బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడుతున్న పార్టీలకే ఓట్లు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ముంజ పూర్ణ గౌడ్, మాచర్ల రాజాగౌడ్, సురేష్,మండ సాయిప్రభాస్, సహర్ష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న

## విద్యాశాఖ అధికారులను సస్పెండ్

## చేయాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-హనుమకొండ




హనుమకొండ నగరంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం హన్మకొండ రామ్ నగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షతన జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్ వహించారు .ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలో జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ అలాగే ప్రైవేటు కార్పొరేటు జూనియర్ కళాశాలలకు జిల్లా విద్యాశాఖ అధికారులు డీఈఓ ఎంఈఓ లు, లు అలాగే డివై ఈవో కోమ్ముకా స్తున్నారని ఆరోపించారు. నగరంలో కొన్ని ప్రైవేటు కొన్ని ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలో అనుమతులు లేకుండా నడుస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయంపై గతంలో జిల్లా విద్యాశాఖ అధికారి కి ,ఎంఈఓ కి ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన ధర్నాలు చేసిన పట్టించుకోలేదన్నారు. అలాగే నగరంలో ప్రైవేట్ కార్పొరేటు ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలు కొన్ని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్నాయన్నారు. వీళ్ళు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కై వారికి కొమ్ముకాస్తున్నారు . ఇలాంటి అధికారులు ఉండడం వలన పేద విద్యార్థులు లక్షల రూపాయల్లో ఈ విద్య సంస్థలకు ఫీజులు కడుతున్నారు . విద్యార్థుల తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తూ అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వెంటనే స్పందించి దీనికి కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. లేదంటే నగరంలో విద్యార్థి ఉద్యమాలు ఉదతం చేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో నవ్య, సంధ్య ,ప్రవళిక, అనూష శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ఐడియల్ పాఠశాల లో

## తల్లిదండ్రుల సమావేశం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హన్మకొండ లోని ఐడియల్ పాఠశాల లో తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్య, రోజువారీ జీవన అలవాట్లు, వారి ప్రవర్తన, జీవన విధానం, మానవత్వం, సామాజిక నిబంధనలలో మెరుగైన అవకాశాల కోసం అవగాహన, పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ఐఓబి అధికారులచే నిర్వహిం చబడిన వ్యాస రచన పోటీలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శివశ్రీ హాస్పిటల్ వరంగల్, చైల్డ్ సైకాలజీ మెంటర్ డాక్టర్ కె చంద్రశేఖర్ ఆర్య విచ్చేయగా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా ర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..

## కుట్టు మిషన్ శిక్షణతో

## ఉపాధి అవకాశాలు



నవతెలంగాణ-నడికూడ

అరవిందో ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చర్లపల్లి గ్రామానికి చెందిన మహిళలకి చర్లపల్లి కేంద్రంగా నెల రోజుల పాటు భోజన వసతి కలిపించి ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ నేర్పించడం జరిగింది. ఆదివారం శిక్షణ ముగింపు సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిధులుగా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, దళితబంధు మండల కో ఆర్డినేటర్ కోడెపాక కరుణాకర్, సమన్వయ కమిటీ సభ్యులు బీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొల్లారం అనిల్ కుమార్, సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ దోమ పవన్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల రోజుల పాటు కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చిన శ్రావణి ని సన్మానించారు. ఈసందర్భంగా వారు మాటా డుతూ ఇంత మంచి చక్కటి అవకాశాన్ని కలిపించి, మహిళలకి శిక్షణ ఇచ్చిన అరవిందో ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న మహిళలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చౌటుపర్తి గ్రామానికి చెందిన యువకులు సుమారుగా 50 మంది మాజీ ఎమ్మెల్యే ములుగురు బిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన యువకులు కరుణాకర్, కుక్కల రాజు, ఓదెల సందీప్, వంగ రాజు, ఓదెల రాకేష్, ఓదెల ప్రవీణ్, తనుగుల రవికుమార్, టేకుమట్ల సంతోష్, ఓదెల రంజిత్, ఓదెల అఖిల్, గుండెబోయిన విజేందర్, గుండెబోయిన రాజేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయ కులు మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి జయంతి లాల్, బిజెపి సీనియర్ నాయకులు దుబ్బాసి వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రాజవీర్, పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ రాజభద్రయ్య, సుధీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిదారుని అరెస్టు..11 కిలోల గంజాయి స్వాధీనం..

నవతెలంగాణ-కాజీపేట



అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 11 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం రాత్రి కాజీపేటలో చోటుచేసుకుంది. కాజీపేట పోలీస్ స్టేషన్ నందు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్ వివరాలు వెల్లడించారు, ఆయన తెలిపిన వివరాల మేరకు కాజీపేట రైల్వే స్టేషన్ ముందు గల ఆటో స్టాండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానస్పదంతో బ్యాగుతో కనబడగా, పోలీసులు అతని వద్దకు వెళ్లి అట్టి వ్యక్తిని, బ్యాగును తనిఖీ చేయగా అందులో ఎండు గంజాయి లభ్యమైనట్లు తెలిపారు, వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో అతన్ని విచారించగా అతను శత్రుదన్ భోగేందర్ మహతో 38 మదుబాని జిల్లా బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా తెలపడం జరిగింది, నిందితుని తల్లిదండ్రులు అనారోగ్యంతో ఉన్నందున ఆర్థిక పరిస్థితులు ఎక్కువ అవ్వడంతో సులువుగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో గత కొద్ది రోజుల క్రితం అతని స్నేహితుడైన సంతోష్ అనే వ్యక్తిని కలిసి డబ్బులు సంపాదించడం కొరకు సలహా అడగగా గంజాయి బిజినెస్ చేస్తే డబ్బులు వస్తాయని సలహా ఇవ్వగా, నిందితుడు మూడవ తేదీన ఒడిశా రాష్ట్రంలోని బర్మాపూర్ లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయిని కిలోకు 1800 రూపాయల చొప్పున గంజాయి కొనుగోలు చేసి కాజీపేట రైల్వే స్టేషన్ లో విక్రయాలు చేయడానికి నాలుగు ప్యాకెట్లలో 11 కిలోల గంజాయిని తీసుకొని అక్కడినుండి బయలుదేరి శనివారం రాత్రి కాజీపేట రైల్వే స్టేషన్ లో దిగి స్టేషన్ ఎదుట ఉండడంతో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. నిందితుడు వద్ద లభించిన గంజాయి విలువ అందాజ 275000 ఉంటుందన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ తనిఖిలలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ బాబూలాల్, ఎస్సై వంశీకష్ణ, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ సంజీవరావు, కాజీపేట ఇన్స్పెక్టర్ సార్ల రాజు, ఎస్సై సిహెచ్ లలిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 11న తెలంగాణ పీపుల్స్

## జాయింట్ యాక్షన్ కమిటీ సదస్సును విజయవంతం చేయాలి

నవతెలంగాణ- హన్మకొండ



ఈనెల 11వ తేదీన తెలంగాణ పీపుల్స్ జయంతి యాక్షన్ కమిటీ సదస్సును విజయవంతం చేయాలని పీపుల్స్ మూమెంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విజ్ఞప్తి చేశారు.ఆదివారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యం లో ఈ నెల 11 తేదీన హన్మకొండ నక్కల గుట్టలోని కాకతీయ హరిత హెూటల్ లో గల ఏకశిలా హాలులో ఉదయం 10-30 గంటలనుండి మధ్యాహ్నం 2-30 గంటల వరకు జరిగే సదస్సును విజయవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షతన సదస్సు బాల సముద్రంలోని వారి స్వగహంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారులతోసదస్సు సన్నద్ధ సమావేశం జరిగింది.ముందుగాసదస్సు కరపత్రం విడుదల చేశారు. అనంతరం కన్వీనర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ నవంబరు 30 న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రప్రజలకు తెలంగాణ పీపుల్స్ జాయింట్ కమిటీ "రాష్ట్ర సహజ వనరులను కొల్లగొడుతూ,ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ,ప్రజా వ్యతిరేక ,నిరంకుశ పాలన సాగిస్తున్న కేసీయార్ ప్రభుత్వాన్ని ఎండగడదాం !దేశ వ్యాపితంగా కార్పోరేట్ అనుకూల విధానాలతో .ఫాసిస్టు స్వభావంతో విద్వేషాలను రెచ్చ గొడుతున్న బీజేపీ పార్టీ విస్తరణను రాష్ట్రంలో అడ్డుకుందాం !అనే నినాదంతో సదస్సు నిర్వహించబోతున్నామన్నామని అన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగ సుప్రీంకోర్టు పూర్వ న్యాయ మూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ,తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ ,విశిష్ట అతిథులుగ రాష్ట్ర కో-కన్వీనర్ కన్నెగంటి రవి,కె.రవిచంద్ర పాల్గొని ప్రసంగిస్తారనీ ఈ సదస్సులో ఉమ్మడి జిల్లా మేధావులు, ప్రజాస్వామిక వాదులు , న్యాయవాదులు ,ప్రజాసంఘాల ప్రతినిధులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు,ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేయగలరని పిలుపునిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బి.రమాదేవి ,పులి అరుణ ,నల్లెల్ల రాజయ్య,గురిమిల్ల రాజు,కాంపెల్లి ప్రవీణ్ ,యం.రమేశ్ ,తంపుల మొగిలి,ఎ.రాములు,జనగాం కుమార స్వామి ,కొమురయ్య ,రాచర్ల బాలరాజు,మిద్దెపాక ఎల్లయ్య,బాదావత్ రాజు,ఎ.రవీందర్,కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల కుటుంబాలకు పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని జోగంపల్లి గ్రామానికి చెందిన ఇజిగిరి.చందర్ రావు తండ్రి ఇజిగిరి. సాంబయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. గోవిందపూర్ గ్రామంలోని అలుగోజు. రాఘవేంద్రాచారి తండ్రి నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ చనిపోయారు. విషయం తెలుసుకున్న 2005-06 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు స్పందించి 50,000/-రూ??ల విరాళాలను సేకరించారు. బాధిత కుటుంబాలు ఇజిగిరి. చందర్ రావు కుటుంబానికి 25,000, అలుగోజు. రాఘవేంద్రాచారి కుటుంబానికి 25,000, చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాసి.శ్రావణ్, రంగు.రాజేష్ ,భానుచందర్, కొగిలా సుమన్, పెద్ద సుమన్,తిరుపతి,రఘు,శ్రీధర్,శంకర్,రమేష్ అశోక్ , లడ్డు పాల్గొన్నారు.

